సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com

శనివారం 7, డిసెంబర్ 2024 8 పేజీలు





# సొసైటీల అభివృద్ధికి కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)- సొసైటీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారులు కేవలం పశువులకు వ్యాక్సినేషన్ ఇవ్వడం, వాటి సంఖ్య నమోదు చేయడం మాత్రమే కాకుండా పాడిపరిశ్రమ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

2లో




# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- ఆడబిడ్డకు, వైద్యానికి అందించే ఆర్థికసాయం స్వాగతించే పథకాలు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- రూ.2.15కోట్ల విలువచేసే కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణి
- సిఎం ఆర్ఎఫ్ లబ్దిదారులకు.40.50లక్షల విలువచేసే చెక్కులు అందించిన ఎమ్మెల్యే

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదవర్గాల సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు లబ్దిదారులకు సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం మున్సిపాలిటీ, లక్ష్మీదేవిపల్లి, చుంచుపల్లి, సుజాతనగర్ మండలాలకు చెందిన 215మంది లబ్ధిదారులు రూ.2.15కోట్ల విలువచేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను, అదేవిధంగా 110 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ కుంచి మంజూరైన రూ.40.50లక్షల విలువచేసే చెక్కులను శుక్రవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అందజేశారు.

2వ పేజీలో...




# ఇందిరమ్మ ఇండ్ల యాప్‌పై సంపూర్ణ అవగాహన కల్పించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి.. కలెక్టర్
- ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు.

7వ పేజీలో...



## పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్

పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం

8లో




## వరుస చోరీల దొంగ అరెస్టు

విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి రహమాన్

8వ పేజీలో...



# పోలీసుశాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- ఘనంగాహోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



కొత్తగూడెం టౌన్ ,సూర్య(మేజర్ న్యూస్)- పోలీసు శాఖలో హోంగార్డు ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం పట్టణపరిధిలోని ఐఎంఏ ఫంక్షన్ హాలులో 62వ హోంగార్డు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

2వ పేజీలో...



5లో

## హరి హర సుత అయ్యప్ప క్షేత్రంలో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

# విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలి

మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



4వ పేజీలో...

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న బిఆర్ అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరికీ సమాన విద్యా, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం మరియు భావ ప్రకటన, సమన్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పితా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి..

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – యువత వ్యాపార రంగాలను ఎంచుకొని ఆర్థికంగా ముందుకు సాగాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని అబ్బుగూడెం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మినీ న్యూ గ్రీన్ ఫ్యామిలీ రెస్టారెంట్ (దాబా) ను ఎమ్మెల్యే శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రెస్టారెంట్లో భోజనం చేసి యజమాని రుచికరమైన భోజనం పెట్టినందుకు అభినందించి, వ్యాపార అభివృద్ధి చెందాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. వారి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే విచ్చేసి దాబాను ప్రారంభించినందుకు యజమాని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, మండల యువజన అధ్యక్షులు వేముల నరేష్ బాబు, జిల్లా నాయకులు పర్సా వెంకటేశ్వరావు, వేముల రమణారావు, మైనార్టీ నాయకులు షేక్ గఫార్, దస్తగిరి, బాజీ బాబా, అహ్మద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిఎం కృష్ణయ్యను సన్మానించిన ఏఐఎంపిపివైసి చైర్మన్ ఎండి ఇబ్రహీం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వీసం కృష్ణయ్యను అఖిలభారత మండల్ ప్రజా పరిషత్ ఇల్లందు నియోజకవర్గ చైర్మన్ ఎండి ఇబ్రహీం, ఐఎన్ టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి మహబూబ్ లు శుక్రవారం జిఎం ఛాంబర్ లో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ ఒకనాడు 12వేల మంది కార్మికులతో కలకలలాడిన ఇల్లందు ఏరియా ప్రస్తుతం బొగ్గు గనులు లేకపోవడంతో సంఖ్య పూర్తిగా తగ్గిందని, నూతన జిఎం కృష్ణయ్య నేతృత్వంలో మళ్లీ ఇల్లందు మనుగడ కు పూర్వ వైభవం వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. పట్టణంలోని వ్యాపార సంస్థలన్నీ సింగరేణి కార్మిక కుటుంబాలపైనే ఆధారపడి ఉన్నాయని కాబట్టి జి ఎం ఇల్లందు మనుగడ కోసం నూతన బొగ్గు బావులను స్థాపించి పూర్వ వైభవాన్ని తేవాలని ఆయన ఆకాంక్షించారు.

## మృతురాలి పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** – భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఉడతనేని విశ్వేశ్వరరావు మాతృమూర్తి సత్యవతి అనారోగ్య కారణంగా శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అశ్వరావుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ముష్టిబండ చేరుకొని సత్యవతి పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలోనే మృతురాలి కుటుంబీకులను ఓదార్చారు నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా తో పాటు దొడ్డ శ్రీనివాసరావు, దొడ్డా చిన్న సత్యనారాయణ, కోకలకుంట రవి, బందారుపల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి..

### పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** – మండల కేంద్రంలో దళిత సంఘ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రూపకర్త,భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు వేల్పుల నరసింహారావు అధ్యక్షతన ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ వద్ద వర్ధంతి సభ ఏర్పాటు చేసారు. వర్ధంతి సభకు జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సభను ఉద్దేశించి దళిత సంఘం సీనియర్ నాయకులు మోదుగు ఆదాం మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సమాజంలో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని,బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులు దక్కాలని,అంటరానితనం నిర్మూలనే ధ్యేయంగా ఉద్యమాలు నడిపించారని తెలిపారు. రాజ్యాంగ రూపకర్తగా,భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి గా సేవలందించారని, ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం భారతరత్న తో సత్కరించిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు ప్రపంచ నలుమూలల కీర్తింపబడుతోందన్నారు. అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా క్రియాశీలక ఉద్యమాలు ప్రారంభించారని, బడుగు బలహీన వర్గ ప్రజలకు ప్రజా తాగునీటి వనరులు తెరిచేందుకు ప్రజా ఉద్యమం ద్వారా పాదయాత్ర చేసారని, దేవాలయంలో ప్రవేశించే హక్కు కోసం పోరాటాన్ని నిర్వహించారని తెలిపారు. అంబేద్కర్ రచనల ద్వారా ఎందరో స్ఫూర్తి పొందారని,ఆయన ఆశయ సాధనే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మోదుగు ఆదాం తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు,మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మోదుగు సుగుణ రావు, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, నర్వనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరావు, తెలంగాణ మాదిగ దండోరా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోదుగు రామకృష్ణ, పోతురాజు నాగరాజు, ధరావత్ రాంబాబు, రామిశెట్టి నాగేశ్వరరావు, వందనపు సత్యనారాయణ, బోడ నాగరాజు, మోదుగు ప్రభాకర్, కోట కుమార్ బాబు, రజక సంఘం నాయకులు ముదిగొండ వెంకటప్పయ్య, దేవరకొండ కిరణ్,దళిత ఉద్యోగ సంఘం నాయకుడు మోదుగ మణికుమార్, జగన్, లాకావత్ రమేష్, దాసరి నాగయ్య, మాలోతు నరసింహారావు (స్వామి),షేక్ మహబూబ్, మాదుగుల నాగరాజు, గోలి సిల్వరాజు, ఇల్లంగి సుందర్, పత్తిపాటి యోహాన్, మంద దేవేందర్, పోతురాజు నరసింహారావు, మంద మోషా, వేల్పుల ముఖేష్, పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన భద్రాచలం ఐటిడిఏ పిఓ







### ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)**– మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ శుక్రవారం సందర్శించారు. నాబార్డ్ సహకరంతో వాసన్ పర్యవేక్షణలో జీవ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని మల్లాయిగూడెం, దిబ్బగూడెం, పండువారిగూడెం గ్రామాల్లోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు సందర్శించి రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మల్లాయిగూడెంలో సారిన కాంతమ్మ ఇంటెన్సివ్ ఫార్మ్ (కోళ్లు, గేదలు, పశుగ్రాసం, కురగాయలు, ఫాం పాండ్, బంతి, బొబ్బర, మినుములు) సాగును పరిశీలించారు. మీరు ఈ ప్రకృతి వ్యవసాయం ఎందుకు చేయాలి అనుకున్నారు. ఫాంపాండ్ వల్ల లాభమా? పంటభూమి నష్టపోతున్నారు కదా! పంటలు వేసుకోవచ్చు కదా అని కాంతమ్మ ను ప్రశ్నించారు. దీనికి ఆమె సమాధానం ఇస్తూ సూపర్నేపియర్ పశుగ్రాసం వల్ల వెన్న శాతం, పాలు 3 నుంచి 5 లీటర్లు అధికంగా వస్తున్నాయన్నారు. ఫార్మ్ పాండ్ లో బొచ్చ, శీలావతి చేపలు పెంచి మా గ్రామంలో అమ్ముకోవటం వల్ల 20 వేలుకు పైగా ఆదాయం వచ్చిందని, కురకాయలు వల్ల నైజ60 వేలు, నాటు కోళ్ళు అమ్మకాలు చేసి జీవనోపాధి పొందుతున్నమాని తెలిపారు. తేనె పెట్టెలు, జీవామృతం తయారీ, వెల్లో ష్లేట్స్, సోలార్ ట్రాప్, లోకాస్ట్తో తయారు చేసిన ఆపిల్ సిడర్ వెనగర్ ను పరిశీలించారు. దిబ్బగూడెంలో మోడియం రాములమ్మ ఫాం పాండ్ చుట్టు వేసి 34 రకాల పండ్లు, కురకాయాల సాగును పరిశీలించారు. కురగాయలు తన ఇంటి అవసరాలకు ఉపయోగించుకుని, మిగిలినవి అమ్మేస్తున్నట్లు తెలిపారు. చేపలు ద్వారా రూ.20వేల ఆదాయం వచ్చిందని చెప్పారు. ప్రకృతి కురగాయలు, రసాయనిక కురగాయల ధరలు తేడా ఉందా అంటే లేదని ఒకటే ధరకు అమ్ముతున్నట్లు చెప్పారు. ఈ పంటలు ద్వారా పెట్టుబడి తక్కువ, రసాయనాలులతో ఎక్కువ పెట్టుబడి పెట్టవలసి వస్తున్నదని, దిగుబడి తగ్గిన ఇబ్బంది లేదని తెలిపారు. పండువారిగూడెంలో జీవ వనరుల కేంద్రని పరిశీలించారు. జీవామృతం ఎన్ని లీటర్లు తయారీ చేస్తారు. ఎంత ధర కు రైతుకు విక్రఇస్తున్నారు. ఏయే కషాయలు తయారు చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జీవ కమిటీ వారు కరెంట్ కనెక్షన్, షెడ్ నిర్మానికి సహకారం అందించాలని కోరగా ఐటీడీఏ ద్వారా సహకారం అందిస్తామన్నారు..రమాదేవి మిల్లెట్ బిస్కెట్స్ తయారు చేస్తున్నామని గతంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలంలో ఐటీడీఏ హాస్టల్స్ మిల్లెట్ బిస్కెట్స్ అందించామని, మరల అవకాశం కల్పించాలని పిఓని కోరగా 3 మండలాలు హాస్టల్స్ కు సప్లై చేయగలరా అని రమాదేవిని అడిగారు. సప్లై చేస్తామని సమాధానం ఇచ్చారు. ప్రకృతి రైతులకు తన ప్రోత్సాహం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అగ్రికల్చరల్ ఏపిఓ ఉదయ భాస్కర్, ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎఓలు శివరామ ప్రసాద్, హార్టికల్చరల్ ఆఫీసర్ వేణు మాధవ్, ఐటిడిఏ డిఇఇ బాపనయ్య, ఎఇ ప్రసాద్, ఆర్ కృష్ణ, ఎఇఓ షకీరా భాను, సాయి, వాసన్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీష్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

### మండల రాము, ఆవునూరు గణేష్, మడుగు సాంబమూర్తి



**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య క్యాంప్ ఆఫీసులో భారత రత్న రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి, జిల్లా బీసీ నాయకులు ఆవునూరి గణేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల చట్టబద్ధ హక్కుల కోసం పోరాడిన మహానేత బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ పార్టీ సీనియర్ నాయకులు బొల్ల సూర్యం, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ తాటి బిక్షం రాంబాబు , ఇల్లందు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కమల్ కోరి , యాకూబ్, నరేష్, నాయకులు పూనెం సురేంద్ర, కృష్ణ ప్రసాద్, భార్గవ్, చెట్టు రవి, బాలాజీ, కిరణ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 07 డిసెంబర్ 2024

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు ఘన నివాళులులు అర్పిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త ఇతను అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడనీ, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి సామాజిక సమానత్వం న్యాయం హక్కుల స్ఫూర్తిపై ఆధారపడి బాబాసాహెబ్ రాజ్యాంగం దేశ ప్రజలకు అత్య ంత శక్తివం తమైన సాధనం – దానిని పరిరక్షించడానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని రాజ్యాంగ నిర్మాతకు నా వందనం అని కొని యాడారు... .ఈకార్యక్రమంలోజిల్లాఐఎన్.టి. యు.సి,, మహిళా, ఎస్సి సెల్,సేవాదళ్ ,కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,బొడ్డు ఓబొందయ్య,సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ ,మొక్కా శేఖర్



గౌడ్,రాష్ట్ర ఓ.బి.సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసిం హరావు ,కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, మలీదు వేంకటేశ్వ రరావు, లకావత్ సైదులు నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, మద్దినేని రమేష్,నగర ఓ .బి.సి.సెల్, ఐ .ఎన్.టి.యు.సి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, జిల్లా ఐ . ఎన్.టియు.సిఓ .బి.సిసెల్ ఉపాధ్యక్షులు ఎం.డి. వై.పాషా, గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గడ్డికొప్పుల ఆనంద్ రావు, బండి నాగేశ్వర రావు, సంపటం నరసింహరావు, గడ్డం వెంకటయ్య, మహమూద్, నూ కారపు వేంకటేశ్వరరావు,ఫరీద్ ఖాద్రి,భూక్యా సురేష్ నాయక్, కమతం రామ క్రిష్ణ, గుడిపుడి వేంకటేశ్వర్లు, రాకేష్, చంద్రిక నాయకులు పాల్గొన్నారు.

# శోకసముద్రంలో పడమటి తండా

## రోధిస్తున్న బంధువులు కుటుంబ సభ్యులు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**

ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పడిమడ తండాకు చెందిన గుగులోత్. శివరాజు. మూడు.హర్షవర్ధన్.అనే విద్యార్థులు మృతి చెందారు . ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి వీరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. విషయం తెలుసు కున్న తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాల ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి వారి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బతుకుతెరువులలో వెలుగులు నింపుతారని ఆశపడిన కుటుంబాలలో ఆరిపోయిన దీపాల లాగా ఆ రెండు కుటుంబాలు శోకస ముద్రంలో మునిగిపో యినాయి ఇరు వురు స్నేహితులు కావటం, ఇల్లు పక్కప క్కనే ఉండటంతో వీరి బంధం విడదీ యరానిది. రోడ్డు



ప్రమాదంలో ఇరువురు ఒకేసారి మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అమ్ముకున్నా యి వందల సంఖ్యలో గ్రామస్తులు తల్లి రావ టంతో గ్రామం శోకసముద్రంలో మునిగి పోయింది. ఎంతో ఆశతో తమ పిల్లలు ఇంటికి తిరిగి వస్తారు అనుకున్న తరుణంలో రోడ్డు ప్రమాదంలో ఇలా నా బిడ్డలు విగత జీవిలుగా మా ఇంటికి తిరిగి వస్తారని అనుకోలేదని వారు తమ రోదనని వినిపిస్తున్నారు తమ కళ్ళ ముందు ప్రతిరోజు కళకళలాడుతూ తిరుగుతుండే తమ పిల్లలు ఈ అకాల మృత్యువుతో తమ కుటుంబాలలో ఇంత విషాదం మిగులుస్తారని మేము కలలో కూడా ఊహించలేదని గ్రామస్తులు వాపోతున్నారు ఏ ఇంటిలో చూసినా మరణరోధనే ఆ ఇద్దరు పిల్లలు మరణ వార్త విన్న తండా ఒక్కసారిగా ఉలిక్కిపడి తమ పిల్లలకు ఏమైంది అని బోరుణ విలపించడం మొదలుపెట్టారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ గుగులోతు రమేష్ భూక్య కోటి భూక్య సిమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ లైఫ్ క్లినిక్,డయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభం

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**




మారుతోన్న ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ఆస్పత్రులకు ఎంతో ప్రాధాన్యత ఏర్పడింది.. ఆస్పత్రి అందు బాటులో ఉండడం తోపాటు. గ్రామీణ ప్రాంతంలో అందరికీ మెరుగైన వైద్యం అందించాలని ముఖ్య ఉద్దేశంతో అన్ని రకాల సదుపాయాలతో హాస్పటల్ ను ప్రారంభించడం జరిగింది.తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఏపీజీవిబీ బ్యాంక్ కాంప్లెక్స్ నందు, నుతంగా ఏర్పాటు చేయడబడిన ఆర్ఆర్ఆర్ న్యూలైఫ్ క్లినిక్ అండ్ దయాగ్నోస్టిక్ ఆసుపత్రి ప్రారంభమైంది. ఆర్ఆర్ఆర్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆసుపత్రిని శుక్రవారం డా.కోట రాంబాబు(ఎంఎస్ సర్జన్), టీ.పాలెం పీఏసీఎస్ ఛైర్మన్ చావా వేణుగోపాల్ కృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సెంటర్ నందు డా.కె. రాజేశ్ ఎండీ (ఏవైఎస్),డా. సుప్రియ (ఎంబీబీఎస్) ద్వారా వైద్య సేవలు అందించబడతాయని, ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని సోదియోగం చేసుకోవాలని మేనేజ్మెంట్ తెలిపింది. అధికారులు ఎంపిఓ సూర్యనారాయణ, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ సెంట్రల్ బ్యాంక్ కోపరేటివ్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ మీరా, కర్నాటి రాజేంద్రప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, మందడి ఇజ్రాయిల్ కొమ్ము శ్రీను, మేనేజ్మెంట్ రాజేంద్రప్రసాద్,రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల ధర్నాను జయప్రదం చెయ్యండి.. కె నరేందర్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 6 )మండలంలోని మధ్యా హ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి మండల విద్యాధికారికి తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర మాట్లాడుతూ...మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 16,17 తేదీలలో ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల ధర్నాకు పిలుపునిచ్చిందని దీన్ని మధ్యాహ్నం భోజనం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒకే నరేంద్ర పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు,కోడిగుడ్ల బిల్లులు,వంట చేయటానికి గ్యాస్ సిలిండర్లు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా పదివేల వేతనం ఇవ్వాలని,కాటన్ చీరలతో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని,కనీస వేతనం 18000,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలి డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని,ఆ ధర్నాకు మునుపే ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని,లేనియెడల పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని కే నరేంద్ర హెచ్చరించారు.గత సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ అధ్యక్షు కార్యదర్శులు మేదరి మంగుతాయి,యంస్వరూప, విక్టోరియా,కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు నివాళి అర్పించిన డి ఎం హెచ్ ఓ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటో డి ఎం హెచ్ ఓ డాక్టర్ బి కళావతి బాయి పూల మాల వేసి నివాళులు అర్పిం చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సైదులు, డాక్టర్ చందునాయక్, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ రామారావు, డాక్టర్ మోత్యా, సిబ్బంది పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి

## – మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు గారు ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమెందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని నామ కోరారు.

# భారత రత్న బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన

## –: శీలం వెంకట నర్సిరెడ్డి.

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**



వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మరియు పాత సెంటర్లో ఉన్న బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సామాజిక సమానత్వం న్యాయం మరియు హక్కులు కోసం పోరాడిన గొప్ప నాయకత్వం కలిగిన వ్యక్తి బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వారికి ఇవే మా నివాళులు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, రాష్ట్ర పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బొళ్ళ గంగారావు, మిట్టపల్లి నాగేశ్వరరావు(నాగి), పణితి శ్రీను, దార్న రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, తెళ్ళూరి వీరయ్య, వేల్పుల భరత్, బండారు తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, సయ్యద్. ఆన్వర్, సుధాకర్, రూప్ల, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా చల్లగుండ్ల సాయి తేజ చౌదరి నియామకం



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్ని కల్లో ఖమ్మం యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గా విజయం చల్లగుండ్ల సాయి తేజ చౌదరి నియా మకం జరిగింది. ఈ సంద ర్భంగా సాయితేజ మాట్లా డుతూ తన గెలుపు కోసం కృషి చేసిన రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ నాయకులు మిత్రులు, శ్రే యోభిలాషిలు, సన్నిహి తులు,కుటుంబ సభ్యులకు అందరికీ పేరు పేరున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ (టి.ఎన్.ఎస్.వి )జిల్లా అధ్యక్షులు గా చేసిన అనుభవం,రేవంత్ సైన్యం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పార్టీ గెలుపులో సోషల్ మీడియా ద్వారా ప్రధానపాత్ర వహించినట్లు తెలిపారు.

## కామేపల్లి తాసిల్దార్ ఆఫీసును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్డీవో



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్** కామేపల్లి తహసిల్దార్ కార్యాల యాన్ని శుక్ర వారం ఖమ్మం ఆర్డీవో నరసింహారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు ఫైల్స్ ను పరిశీలించారు. సంతృప్తి వ్యక్తం చేశారు .తహసిల్దార్ ఆఫీస్ కు వివిధ పనులపై వచ్చే వారిని సిబ్బంది ఇబ్బంది పెట్టకుండా పనిచేసి పంపాలని సూచించారు. ఎక్కడ అవినీతి ఆరోపణలు రాకుండా మండల రెవెన్యూ అధికారులు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోపణలు వస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ రఫీ, ఆర్ ఐ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సారధి నగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధం..

-జిల్లా లెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
-శనివారం ప్రారంభించనున్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**ఖమ్మం (సూర్య బ్యూరో):** సంవత్సరాలుగా అపరిష్కృ తంగా ఉన్న స్థానిక సారధి నగర్ – మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి మార్గం ప్రారంభోత్సవానికి సిద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ ముజ మ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం మామిళ్లగూడెం – సారధినగర్ లను అనుసంధానించే రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలి ంచారు. అండర్ బ్రిడ్జ్ కి ఇరువైపుల కలెక్టర్ స్థానికులతో కలిసి తిరిగారు. ఏర్పాట్లపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశా రు. శనివారం రైల్వే అండర్ బ్రిడ్జ్ ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించ నున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ వి. రవికుమార్, ఆర్ఐ ఎస్.కే. వహీద్, అధికారులు, ఉన్నారు.

# కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డీసీవో..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి డిసెంబర్6)మండల పరిధిలోని విశ్వనాధపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి గంగాధర్ శుక్రవారం తనిఖీ చేశారు.కేంద్రాన్ని వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు ధాన్యంను తుర్పాల పడుతుండటంతో దానిని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నాణ్యత ప్రమాణా లకు లోబడి ధాన్యంను కొనుగోలు చేయటం జరుగు తుందన్నారు.ధాన్యం కొనుగోలు చేసి ఆన్‌లైన్ చేసిన వెంటనే రైతుల ఖాతాలలో పైకం మద్దతు ధర రూ.2320 తోపాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బోనస్ పైకం రూ.500 జమ చేస్తున్నట్లు తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలి యజేయాలన్నారు. విశ్వనాధపల్లి హైస్కూల్లో ఎండీఎం తనిఖీవిశ్వనా ధపల్లి హైస్కూల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని మండలస్పెషల్ ఆఫీసర్ అయిన డీసీవో గంగాధర్ తనిఖీ చేశారు. వంటశాల, సరుకుల నిల్వ గదులను పరిశీలించారు. మరుగుదొడ్ల కలియతిరిగి వాటిని వినియో గం, శుభ్రత విద్యార్థులతో మాట్లాడారు. పదోతరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. డీసీవో వెంట ఎంఈవో జయరాజు, హెచ్ఎం పద్మావతి, సొసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, రైతులు వడ్డె విఠల్‌రావు, వడ్డె కోటయ్య, చిలుముల వెంకటయ్య, వడ్డె రవి తదితరులు ఉన్నారు.

# మహిళలకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్

## -ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు





**కల్లూరు డిసెంబర్6(సూర్య న్యూస్):** మహిళలకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లే కాక అగ్రవర్ణ పేదలకు కూడా రాజ్యాంగ ఫలాలు అందాలని అన్ని వర్గాల అభ్యున్నతకై శ్రమించిన మేధావి భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించారు .శుక్రవారం మెయిన్ రోడ్డు నందు అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ,ఐక్య దళిత వేదిక, జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు అంబేద్కర్ యొక్క సేవలను కొనియాడారు. సందర్భంగా దళిత ఐక్యవేదిక నాయకులు ఖమ్మం పాటి పుల్లారావు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఖమ్మం పాటి మల్లేశ్వరరావు జర్నలిస్టుల తో కలిసి అంబేద్కర్ వర్ధంతి వేడుకలు జరపటమే కాకుండా, ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం ,పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని నమ్మి ఆ దిశగా జాతి నడిపించిన మహనుభావుడు ప్రపంచ మేధావి, న్యాయ కోవిదుడు,ప్రపంచ దేశాలు కీర్తించే వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని ఆ మహనీయుడిని స్మరించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం సేవాదళ్ అధ్యక్షులు పాపబత్తిని నగేష్,లక్కినేని కృష్ణ, పెద్ద బోయిన శీను, కల్లూరు యూత్ అధ్యక్షులు ఆర్లకుంట నరసింహా రావు, రిటైర్డ్ ఆర్ సి ఓ మేకతోటి పుల్లయ్య, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, కోట పుల్లయ్య,యంగల సురేష్, బైర్ల కాంతారావు,యంగల వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు(మెకానిక్),బొక్కా వెంకటేశ్వర్లు, నోటి కృష్ణారెడ్డి, అప్పిరెడ్డి, దామాల సురేష్ బాబు, పసుపులేటి శ్రీను, రాజబోయిన శ్రీను, యాసా శ్రీకాంత్, పొన్నూరు వెంకటేశ్వరరావు,ఖమ్మంపాటి వెంకటేశ్వరరావు, వేము దినకర్, చందులాల్, కనకపుడి జయరాజు తరితరులు పాల్గొన్నారు.

# పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు



**వైరాసూర్యమేజర్ న్యూస్ః** ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీ లోని పలు ప్రాంతాలకు చెందిన వివిధ రకాలైన వృత్తులు ద్వారా తమ జీవనోపాధికి ఉపయోగపడే ఉపకరణాలు అందించటం చాలా సంతోషదాయకం అభినందనీయమని పలువురు వక్తలు కొని ఆడినారు పర్పుల్ డిఎన్ఏ సొసైటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన వైరా లో జరిగిన కార్యక్రమంలో పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వైరా వ్యవస్థాపక అధ్యక్షుడు చిత్తలూరు శ్రీనివాసరావు సతీమణి డాక్టర్ నాగ సుధ దంపతుల కుమారుడు అకిల్ మరియు మిరియం ల స్టేజ్ సెలబ్రేషన్స్ పురస్కరించుకొని 110 సేవా కార్యక్రమాలు చేయడం అమెరికాలో స్థిరపడినప్పటికిని సొంత ఊరును గుర్తుంచుకొని తన మాతృభూమిలో జీవిస్తున్న నిరుపేదలు సహాయం అందించటం అభినందనీయమని వక్తలు కొనియాడినారు మధు విద్యాలయాల సంస్థ చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు అకిల్ మిరీయంల స్టేజ్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేసినారు చిత్తలూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సంస్థ స్థాపించిన ప్రధాన ఉద్దేశం తమ జీవనోపాధికి ఇబ్బంది పడుతున్న నిరుపేదలకు సహాయం అందించటం తద్వారా వారు భవిష్యత్తుకు చక్కని మార్గం ఏర్పరచుకోవాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన 35 వేల రూపాయలు విలువచేసే యూనిఫామ్స్ వైరా ప్రాథమిక పాఠశాల లో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఇస్తున్న మాదిరిగా 115000 రూపాయలు విలువచేసే బాల వికాస్ ఉపకార వేతనాలు రూపేనా ఆర్థిక సహాయం, వందమంది విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన రాత సామాగ్రి 14మంది రైతులకు పవర్ స్ప్రేయర్లు ఎనిమిది మంది రైతులకు పట్టాలు 40 మంది యువత మరియు వికలాంగులకు కుట్టు మిషన్లు ముగ్గురు వికలాంగులకు బట్టల షాప్ నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి 16 మంది కిరాణా దుకాణం నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి, నలుగురికి ఫ్యాన్సీ షాపు నిర్వహించుకునేందుకు అవసరమైన సామాగ్రి ఆరుగురు నిరుపేదలకు నిత్యవసర సరుకులు రెండు పాఠశాలలకు టై మరియు బెల్ట్స్ పంపిణీ , నిరుపేద విద్యార్థులు మెడిసిన్ సీటు సాధించిన సందర్భంగా పదివేల రూపాయలు నగదు అందజేయగా మొత్తం 11 లక్షల రూపాయలు విలువచేసే సామాగ్రి పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు, డాక్టర్ నాగ సుధ, అకిల్ మరియు మిరియం ఉపాధ్యక్షులు చౌడవరపు బదరీ నారాయణ కార్యదర్శి కవిత రాణి ఆర్గనైజింగ్ కార్యదర్శి పెనుగొండ ఉపేంద్రరావు, ఏబుల్ ఇండియా ప్రతినిధి జోజు ఖమ్మం స్కిల్ ఫౌండేషన్ డైరెక్టర్ రాంబాబు సాయికిరణ్ , మిట్టపల్లి భాస్కర్, హిమబిందు సీనియర్ ఉపాధ్యాయులు కృష్ణయ్య సూరి ఎన్నారై పేరెంట్స్ అసోసియేషన్, డిఎన్ఎఫ్ , లయన్స్ సంస్థల సభ్యులు తదితరులు పాల్గొని కాబోయే జంటకు అభినందనలు తెలియజేసినారు.

# మృతులకు నివాళులు అర్పించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





వేర్వేరు ఘటనల్లో మృతి చెందిన వారి మృతదేహాలను తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుం బూరు దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. అమెరికా కాల్పుల్లో మృతిచెందిన రామన్నపేటకు చెందిన నూకరపు సాయితేజ మృతదేహం శుక్రవారం ఖమ్మం చేరుకుంది. ఈ నేపథ్యంలో ఆ విద్యార్థి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ని ప్రార్థించారు. అదేవిధంగా ఖమ్మంరూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుమలాయపాలెం మండలం పడమటి తండాకు చెందిన గుగులోత్ శివరాజు, మూడు హర్షవర్ధన్ అనే విద్యార్థులు మృతిచెందారు. ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం నిమిత్తం ఉంచిన వారి మృతదేహాలను కూడా దయాకర్ రెడ్డి సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు ఓదార్చారు.

# ఘనంగా పల్లా రాజశేఖర్ జన్మదిన వేడుకలు



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్** డిసెంబర్ 6 ఖమ్మం నగరం ప్రముఖ నాయకులు కీర్తిశేషులు పల్లా జాన్ రాములు వారసులు వారి కుమారుడు పల్లా రాజశేఖర్ వారి స్వగృహంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ మాట్లాడుతూ మా తండ్రి జాన్ రాములు ఖమ్మం పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జాన్ రాములు అని అన్నారు మా తండ్రి పేరు మీదుగా పేద ప్రజల కోసం రక్తదాన శిబిరాలు వస్త్ర దాన శిబిరాలు ఉచిత వైద్య శిబిరాలు క్రీడాకారులకు ఆటల పోటీలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజశేఖర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర నాయకులు పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ, దోతుల వెంకన్న, కాశీమల్ల వెంకటేశ్వర్లు, జర్నలిస్టు పాగ యోనా తదితరులు పాల్గొని పల్లా రాజశేఖర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగులకు పిఆర్టియు మద్దతు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి కారేపల్లి డిసెంబర్ 6) మండలంలో శుక్రవారం ఒక సమావేశంలో విలేకరులతో మాటా ్లడుతూ..పిఆర్టియు సింగరేణి మండల కార్యదర్శి వర్గ సమావేశం జరిగింది.భారత రాజ్యాంగ పరిషత్తు లేఖనా కమిటీ అధ్యక్షులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి ఘనమైన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా నామమాత్రపు వేతనంతో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరికీ టైం స్కేల్ ఇప్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగులు 10వ తేదీ నుంచి చేయబోతున్న సమ్మెకు పిఆర్టియు సింగరేణి మండల శాఖ తమ పూర్తి మద్దతు తెలియజేస్తుంది,ఈ కార్యక్రమంలో మండల పి ఆర్ టి యు అధ్యక్షులు బాలిన వెంకటరెడ్డి,ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ మంగీలాల్, మహిళా కార్యదర్శి అపర్ణ,జిల్లా కార్యదర్శి సెల్వరాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి. బాసు, మండల అసోసియేట్ అధ్యక్షులు ఏ. శంకర్, కార్యదర్శి జాకీర్ బాబా పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సంపూర్ణ అవగాహన కల్పించాలి..

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -దరఖాస్తుల విచారణ ప్రక్రియ ప్రారంభించాలి.. కలెక్టర్

## -ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై క్షేత్ర స్థాయి అధికారులకు సంపూర్ణ అవగాహన కలిగేలా శిక్షణ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల యాప్ పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి జిల్లాకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ అందిందని, లాగిన్ ఐడీలు ఇచ్చారని తెలిపారు. మండల స్థాయిలో తహసీల్దార్లు, ఎంపిడివో లు, ఎంపిఓ లు, ఏపీవో లు, మునిసిపల్ కమిషనర్ల కు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులకు శిక్షణ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో ప్రజాపాలన కార్యక్రమం క్రింద స్వీకరించిన దరఖాస్తుల్లో 357 869 దరఖాస్తులు ఇండ్ల నిమిత్తం వచ్చినట్లు, ఇందులో అత్యధికంగా ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 53990 దరఖాస్తులు అందినట్లు కల`క్టర్ అన్నారు. రోజుకు ఒక అధికారిచే కనీసం 40 దరఖాస్తుల పరిశీలన లక్ష్యంగా చేపట్టి, ఈ నెల 20 లోగా దరఖాస్తుల విచారణ పూర్తయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు. ఈ సమీక్షలో శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

# రేపు పోటు ప్రసాద్ సంస్మరణ సభ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**



భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యదర్శి పలు విద్యార్థి, యువజన, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి ఆకస్మిక మరణం పొందిన పోటు ప్రసాద్ సంస్మరణ సభ ఈనెల ఎనిమిదిన ఆదివారం జరుగుతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ నేడొక ప్రకటనలో తెలిపారు. రోటరీనగర్ లోని పాత మమత మెడికల్ కళాశాల (ఎస్ఆర్ కళాశాల)లోని పువ్వాడ ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని సురేష్ తెలిపారు. ఈ సంస్మరణ సభలో ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఏఐఎస్ఎఫ్ మాజీ నేత అమర్ జిత్ కౌర్ ముఖ్య అతిథిగా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ సంస్మరణ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ నాయకులు కె. రామకృష్ణ (ఏపి సిపిఐ కార్యదర్శి), చాడ వెంకటరెడ్డి, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాస్లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు పాల్గొంటారన్నారు.

ఈ సంస్మరణ సభలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఎంఎల్సి తాతా మధు, సిపిఐ (ఎంఎల్) ఎన్డి రాష్ట్ర కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, టిడిపి నాయకులు వాసిరెడ్డి రామనాథం, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య, వివిధ పార్టీల నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొంటారని సురేష్ తెలిపారు.

# రెండు రోజుల ధర్నాను జయప్రదం చెయ్యండి.. కె నరేందర్

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్6)మండలంలోని మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సింగరేణి మండల విద్యాధికారికి తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి మండల కన్వీనర్ కె నరేంద్ర మాట్లాడుతూ...మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 16,17 తేదీలలో ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు 48 గంటల ధర్నాకు పిలుపునిచ్చిందని దీన్ని మధ్యాహ్నం భోజనం కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఒకే నరేంద్ర పిలుపునిచ్చారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు పెండింగ్ లో ఉన్న బిల్లులు,కోడిగుడ్ల బిల్లులు,వంట చేయటానికి గ్యాస్ సిలిండర్లు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన విధంగా పదివేల వేతనం ఇవ్వాలని,కాటన్ చీరలతో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని,కనీస వేతనం 18000,ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని,ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు రుణాలు ఇవ్వాలి డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని,ఆ ధర్నాకు మునుపే ప్రభుత్వం వెంటనే స్పందించి మధ్యాహ్నం భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని,లేనియెడల పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుందని కే నరేంద్ర హెచ్చరించారు.గత సమ్మెలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం సమర్పించిన వారిలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ సింగరేణి మండల కమిటీ అధ్యక్షు కార్యదర్శులు మేదరి మంగుతాయి,యం స్వరూప, విక్టోరియా,కోటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# హరి హర సుత అయ్యప్ప క్షేత్రం లో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని

**వైరాసూర్యమేజర్ న్యూస్ః**

మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు స్వయం గా అన్నం వడ్డించి అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అని చెప్పి అన్నదానం చేసారు మల్లు నందిని .. మల్లు నందిని మాట్లాడుతూ మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు అన్నదానం చేయడం చాలా అదృష్టం గా భావిస్తున్న అని అన్నారు. ఈ అయ్యప్ప గుడి తమకు చాలా సెంటిమెంట్ అని తెలియచేస్తూ భట్టి ప్రతి సారి నామినేషన్ కి వెళ్లే అపుడు ముందుగా ఇక్కడ పూజ చేసిన తర్వాతనే వెళ్లి నామినేషన్ వేస్తారని తెలియ ్చేసారు .. అందుకే మాకు మన వైరా అయ్యప్ప దేవాలయం చాలా సెంటిమెంట్ అని తెలియచేసారు .. మల్లు నందిని దేవాలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ , ప్రధాన కార్యదర్శి రంగా జనార్దన్ , ఫౌండర్ చైర్మన్ పెనుగొండ రామారావు ,కొప్పురావూరి కృష్ణ మూర్తి , వైస్ చైర్మన్ యాండ్రపూడి శివ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



# పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకం : పోలీస్ కమిషనర్

## -పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం





ఖమ్మం (సూర్య బ్యూరో):
పోలీసు శాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కొనియాడారు. 62 వ. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కారించుకొని సిటీ పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోలీస్ కమిషనర్ ముందుగా సాయుధ హోంగార్డు ప్లా టూన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కవాతు పరిశీలించారు. పరేడ్ కమాండర్ గా E. వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ... హోంగార్డు ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘమని అన్నారు. ఇటీవల భారీ వరదల సమయంలో తమ ఇల్లు సైతం వరద తాకిడికి గురై కుటుంబం ఇబ్బందులలో వున్నప్పటికి అంకిత భావంతో సమాజ సేవలో నిమగ్నమైయ్యారని అన్నారు. సాధా రణ విధులు మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పనిచేస్తూ.... హోంగార్డు వ్యవస్థ పోలీస్ శాఖలో కీలకంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు, ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతయుతమైన సేవలు అందించడంతో పాటు తమిళనాడు, మహా రాష్ట్ర , కేరళ, మధ్యప్రదేశ్ , చత్తీస్‌గఢ్ రాష్ట్రాలలో ఎన్నికల బందో బస్తులో అప్పగించిన భాద్యతలు నిబద్ధతతో నిర్వహించారని అన్నారు. నిత్యం క్రమ శిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమా నికి అన్ని చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అనంతరం హోంగార్డుల స్పోర్ట్స్‌మీట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మీన్ నరేష్ కుమార్ ,అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి , ఏసీపీ సాంబరాజు,ఏఆర్ ఏసీపీలు సుశీల్ సింగ్ , నర్సయ్య , హోంగార్డు ఆర్ ఐ సురేష్, శ్రీశైలం, అప్పలనాయుడు పాల్గొన్నారు.




# వరుస చోరీల దొంగ అరెస్ట్

## -విలేకరుల సమావేశంలో వైరా ఏసిపి రహమాన్

మధిర, సూర్య మేజర్ న్యూస్:



ఇళ్లే లక్ష్యంగా వరుస చోరీ లకు పాల్పడుతున్న దొంగను మధిర టౌన్ ఎస్సై ఎన్ సంధ్య సారధ్యంలో టౌన్ ఎస్సై- 2 చంద్రశేఖర్, పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు, శుక్రవారం మధిర సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రహమాన్ కేసు వివరాలను తెలియజేశారు. కేసు వివరాలు మధిర లో ఈ మద్య వరుసగా దొంగతనాలు జరుగుతున్నా నేపధ్యంలో 06వ తారీకు శుక్రవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో టౌన్ పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ ఆత్కూర్ రింగ్ రోడ్డుకు వెళ్లేసరికి ఒక వ్యక్తి పోలీస్ వాహనాన్ని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా టౌన్ పోలీస్ ఎస్ఐ 2 చంద్రశేఖర్ మరియు పోలీస్ సిబ్బంది అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా తన పేరు బండి గోపి తండ్రి. శ్రీనివాసరావు, (33 ), కారు డ్రైవర్, మడుపల్లి గ్రామం మధిర మండలం అని తాను కొన్ని నెలలుగా దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పి అట్టి వస్తువులను అమ్ముకొనుటకు వెళదామని ఆత్కూరు రింగ్ రోడ్డు వద్ద ఉన్నానని చెప్పాడు ముద్దాయి గోపి మధిర లో సుందరయ్య నగర్, లడక్ బజార్, మడుపల్లి, ఆత్కూర్, గంపలగూడెం మరియు వత్సవాయి ప్రాంతాలలో మొత్తం తొమ్మిది దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నాడు. తర్వాత అతని వద్ద ఉన్న 150 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి, నగదు 1,50,000 రూపాయలు మరియు అతని ఇంటి వద్దనుండి ఎలక్ట్రికల్ వస్తువులు 2కెమెరాలు 1-సీసీటీవీ, 1-డివిఆర్ స్వాధీనపరచుకొన్నట్లు సీ.ఐ రహమాన్ తెలిపారు. నేరస్తుడు బండి గోపిని క్రైమ్ నెంబర్ 262/2024 యూ/ఎస్ 331(3), 305 బిఎల్ఎస్ క్రైమ్ నెంబర్ 263/2024 యు/ఎస్ 331(3), 305 క్రైమ్ నెంబర్ 265/2024 యూ/ఎస్ 331(3), 305 . 266/2024 యూ/ఎస్ 457, 380 ఐపీఎస్ 267/2024 , 331(3), 305 బి.ఎన్.ఎస్ మధుర టౌన్ పోలీస్ స్టేషన్లో కేసుల నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ మధు,టౌన్ ఎస్ఐ సంధ్య తోపాటు ఈ కేసు చేజించడంలో ప్రధాన పాత్ర పోషించిన పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల సంరక్షణ అందరి బాధ్యత

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-
పిల్లల సంరక్షణను ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.జిల్లా బాలల సంరక్షణ యూనిట్ (డీసీ ల్పీయూ) సమావేశాన్ని శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాను బాల కార్మికరహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు, షాపింగ్ మాల్ తదితర చోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వల్ల పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరులో ఉన్న బాలల సంరక్షణ గృహాన్ని సిడిపిఓ కార్యాలయంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తామన్నారు. సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని, ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో ఆ విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, అది అందరి బాధ్యత అని ఆయన అన్నారు. జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి..? జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసులు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల, గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు, వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురయ్యారా...? ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా...? అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్, హాస్టల్ వార్డెన్ లదేనని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, సిపిఓ సంజీవరావు, మహిళా శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెరేపల్లిలో ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి..

కారేపల్లి సూర్య మేజర్ న్యూస్


సింగరేణి(కారేపల్లి డిసెంబర్6) మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రజా కుల సంఘాల ఆధ్వర్యంలో పేరేపల్లి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ చైర్మన్ దామల్ల సత్యంపాల్గొని పూలమాలతో ఘన నివాళులు అర్పించి అనంతరం వారు మాట్లాడుతూ శుక్రవారం ప్రపంచానికి వెలుగు దూరమైన రోజు నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల మధ్య చిచ్చుపెట్టి రిజర్వేషన్లకు ఎత్తివేయాలని ఆలోచనతో ఉన్నారు. కాబట్టి దళితులు మేల్కొని రిజర్వేషన్లను రక్షించుకోవాలని ఈ సందర్భంగా సత్యం తెలిపారు.సూర్యచంద్రులు ఉన్నంతవరకు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు చిరస్థాయిగా నిలుస్తుందని ప్రతి ఒక్క యువత వారి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు,కార్యదర్శులు దామల్ల రామారావు,దామల్ల వెంకన్న,పప్పుల ప్రవీణ్,పప్పుల శ్రీను,కొప్పుల రామకృష్ణ, కందుల ప్రసాద్,రావురి శ్రీను,మల్లెల నాగేశ్వరరావు,భానోత్ వీరభద్రు,రాయల శ్రీను,భానోత్ నెహ్రూ నాయక్,రాజయ్య, రాజు,స్కూల్ టీచర్స్,విద్యార్థులు,గ్రామ పెద్దలు కుల పెద్దలు మహిళలు పాల్గొని అంబేద్కర్ కి ఘనంగా నివాళులు అరిపించారు.

# పంట పొలాల్లో పంట అవశేషాలను కాల్చవద్దు

**అశ్వరావుపేట ఏడీఏ రవికుమార్**



**చండ్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** పంట పొలాల్లో పంట అవశేషాలు కాల్చడం ద్వారా భూమిలో ఉండే సూక్ష్మజీవుల మనుగడ ప్రశ్నార్థకమవుతుందని అశ్వరావుపేట ఏడీఏ పి రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. పంటలు సాగు చేసే నేలల్లో సేంద్రియ పద్ధతి ప్రాధాన్యత చాలా ఉందన్నారు. సేంద్రియ పదార్థం, పరిణామం, బట్టి పంట దిగుబడి ,పంట ఉత్పత్తులు నాణ్యత పై ప్రభావితం అవుతాయన్నారు. సేంద్రియ పదార్థంలోని కార్బనం నేలలో సూక్ష్మజీవులకు ఆహారంగా ఉపయోగ పడతాయని, అవే సూక్ష్మజీవులు నేలలో పోషక పదార్థాలు పంట మొక్కలకు అందేలా చేస్తాయన్నారు. కానీ నేడు రైతులు పంట పండించిన తర్వాత పంట అవశేషాలను భూమిలోనే కాల్చుతున్నారని, దీని ద్వారా నేలలో కార్బన్ శాతం తగ్గిపోయి ఆ తర్వాత నేలలోని సూక్ష్మజీవులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందన్నారు. దీంతో భూమిలో ఉన్న సూక్ష్మజీవులు వృద్ధి తగ్గి అది పంటలకు కావాల్సిన పోషకాలు తగ్గించి పంట దిగుబడులపై తీవ్ర ప్రభావంతో పాటు, చీడపీడలను నశించే శక్తిని కూడా కోల్పోతుందన్నారు. కావున రైతులు పండించిన పంటలు పూర్తయిన తర్వాత ఆ అవశేషాలను పశువులకు మేతగా తరలించాలన్నారు. అనంతరం నీటితో మురగబెట్టి భూసారాన్ని పెంచుకోవాలన్నారు.

# అధ్యాపకునిగా ఎంపికైన బోడు వాసి



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని రామచంద్రునిపేట గ్రామానికి చెందిన కీసరి వెంకటేశ్వర్లు కుమారుడు కీసరి మధు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జూనియర్ కళాశాల బోటనీ అధ్యాపకునిగా ఎంపికయ్యాడు. టీజీపీఎస్ సి నిర్వహించిన పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 73 వ ర్యాంక్ సాధించి సత్తుపల్లి ఎస్ బి ఎస్ జూనియర్ కళాశాలలో బోటనీ అధ్యాపకునిగా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ తన విజయానికి కారణం తన తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, మణెమ్మ తన చెల్లి మాధవి, తమ్ముడు రాము ప్రోత్సాహం ఉందన్నారు. తన తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా చాలా కష్టపడి మా ముగ్గుర్ని ఉన్నంతంగా చదివించారని తెలిపారు. తన చదువు ఒకటి నుంచి ఐదు వరకు స్థానికంగా రామచంద్రపేట ప్రాథమిక పాఠశాలలో, ఆరు నుంచి పది వరకు బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంటర్ ది మెరిట్ జూనియర్ కాలేజ్ ఇల్లందు, డిగ్రీ స్నేహ కాలేజ్ ఇల్లందులో, ఎమ్మెస్సీ కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో చదివినట్లు వివరించారు. అనేక రకాలుగా అనేక మంది అవమానించారని, ఈ విజయంతో వారందరికీ సంతోషంగా సమాధానం ఇవ్వాలని అనుకుని కష్ట పడి చదివి సమాధానం ఇచ్చానని తెలిపారు. తన లక్ష్యం సివిల్స్ సాధించాలనేదే తన లక్ష్యమని మధు తెలిపారు.

# బిఎస్పీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)–** ఇల్లందు మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 68వర్ధంతి నిర్వహించారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి నరేష్ మాట్లాడుతూ అణగారిన వర్గంలో పుట్టి తన జాతి కోసమే కాదు భారతదేశ సబండ వర్గాలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని అన్నారు.రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బోధిసత్వగా పిలవబడ్డ బాబాసాహెబ్ భారతదేశానికి దిశా దిక్సూచి మాత్రమే కాదని, దేశాన్ని సమానత్వ నావలో ప్రయాణించేలా చేశారన్నారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ జ్ఞానాన్ని కొనియాడుతుంటే ఈ దేశం మాత్రం ఆయన కులాన్ని ఎత్తిచూపే ప్రయత్నం చేస్తూ ఆయన్ని కుల నాయకున్ని చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ కలలు కన్నా రాజ్యాన్ని సాధించాలని,అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ సీనియర్ నాయకులు రాయల శ్రీనివాస్, బొక్క దయాకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు బార్ ఘనంగా నివాళి



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని సందర్భంగా కొత్తగూడెం భార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, బార్ సభ్యులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ, అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల హక్కుల కోసం అంకితమిచ్చి, సమాజంలో సమానత్వం, సర్వజన హితాయ సాధన కోసం పాటుపడ్డారన్నారు.సామాజిక వివక్షను వ్యతిరేకిస్తూ ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయం. 1950లో భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి, దేశానికి ఒక మౌలిక హక్కుల పునాది ఏర్పరిచిన నాయకుడన్నారు.నేటి తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి, తమ హక్కుల కోసం పోరాడే ధైర్యం కలిగించే వ్యక్తిత్వం. ఆయన్ని స్మరించుకోవడం ద్వారా మనం సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండవలసిన బాధ్యతను గుర్తించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు, తోట మల్లేశ్వరరావు, ఎంఎస్ఆర్ రవిచంద్ర, దూదిపాల రవికుమార్,ఎస్. ప్రవీణ్ కుమార్, నల్లమల్ల ప్రతిభ, సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఆటోల బంద్‌ను జయప్రదం చేయండి

**ఆటో జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ బంద్ తలపెట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఆటో బంద్ జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు డి వీరన్న, కుమార్ , చంద్ర శేఖర్, మల్లిఖార్జున్ ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. స్థానిక కొత్తగూడెం పట్టణంలో ఆటో అడ్డాల వద్ద శుక్రవారం ప్రచారం నిర్వహించారు . ఆటోలకు పోస్టర్లు, కరపత్రాలు, కార్మికులకు బ్యాడ్జీలు పెడుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు . ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక సంఘాలతో జేఏసీ ఏర్పాటు చేసి జాయింట్ యాక్షన్ ఏర్పాటుచేసే ఈ సమ్మె ను కొనసాగిస్తున్నామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో సంవత్సరం గడుస్తున్నప్పటికీ నేటికీ ఆటో కార్మికులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో కార్మికులు అనేకమంది రోడ్డున పడ్డారని ఆదాయం లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి ప్రత్యామ్నాయ విధానాలు చెప్పకుండా కార్మికుల పొట్టను కొట్టే పని చేసిన కాంగ్రెస్ విధానాలపై పోరాటం చేయాలన్నారు. ప్రతి కార్మికుడికి జీవనభృతి కింద ప్రతి నెల రూ 15 వేలు ఇవ్వాలని, గృహ లక్ష్మీ పథకం కింద ఇందిరమ్మ ఇల్లు, రూ 5 లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2019 మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలపై దోపిడీని అరికట్టాలన్నారు. ఆటో రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమాన్ని అందేలా చూడాలన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్య రమేష్ రాంబాబు రామ్ కోటి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

**మద్దతు తెలిపిన మున్సిపల్ చైర్ పర్సన్**



శనివారం జరగనున్న ఆటోల బందుకు బిఆర్ఎస్ పార్టీ తరపున కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మద్దతు తెలిపారు. కావున బిఆర్ఎస్ ఆటో యూనియన్ నాయకులు ఈ బందులో పాల్గొనవల సిందిగా పిలుపునిచ్చారు.

# మహిళలు ఉపాధిలో మహారాణులు

**కౌన్సిలర్ రుక్మాంగాధర్**



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) –** మహిళలు ఉపాధిలో మహారాణులని 35వ వార్డు కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి అన్నారు. శుక్రవారం రాజీవ్ పేద ప్రాంత సమైక్య సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెప్మా పీడీ రాజేష్,ఏ డీ ఏం. సీ చంద్రశేఖర్, కమ్యూనిటీఆర్గనైజర్ మౌలాలా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని,అన్ని సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని, మహిళలు మహా శక్తిగా ఎదగాలని కోరారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. అనంతరం సర్వ సమావేశానికి సంబంధించిన ఎస్.ఎల్.ఎఫ్ ఆడిట్ రిపోర్టు చదివి వినిపించారు. మెప్మా పిడి లోను భీమా మహిళా శక్తి పథకాలు, స్ట్రీట్ వెండర్ ,ఫుడ్ కోర్టు, ఇందిరా మహిళ శక్తి గురించి వివరంగా మహిళా సమైక్య సభ్యులకు తెలియజేసారు. అనంతరం మెప్మా పిడి ఏడిఎంసి చంద్రశేఖర్, కమిటీ ఆర్గనైజర్ మౌలాలకు పూలమాలలతో, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ పేద ప్రాంత సమ్మెకు అధ్యక్షరాలు మునిగ సుజాత, కార్యదర్శి మురళీకృష్ణ, కోశాధికారి నాగలక్ష్మి, మరి సమైక్య సభ్యులు రూప బండారి,ఆశ, ఆరిపినేని లక్ష్మి ,ధనలక్ష్మి ,మల్లమ్మ, వరలక్ష్మి, రజిత, లావణ్య వరికుట, సభ్యులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో సుదర్శన హోమం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రముఖ వైష్ణవాలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సుదర్శన హోమం భక్తిశ్రద్ధలతో జరిగింది. యజ్ఞచార్యులు ప్రతాపురం గిరిధరాచార్యులు హోమంలో ఆవు నెయ్యి సమిధలను సమర్పించారు. హోమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో ప్రతినెల శ్రావణ నక్షత్రాన్ని పురస్కరించుకొని సుదర్శన హోమం నిర్వహించడం జరుగుతుందని, హోమంలో పాల్గొనదలచిన భక్తులు 8008184555 ఫోన్ నెంబర్లు సంప్రదించి వారి వివరాలను ముందుగా తెలియపరచాలని తెలిపారు.

**బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించినమున్సిపల్ చైర్మన్ దమ్మా లపాటి**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక రెండవ వార్డు చెరువు అలుగు వద్ద స్మశానానికి వెళ్లడానికి నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. గతంలో బ్రిడ్జి అనేకసార్లు కొట్టుకుపోయిందని, అందువల్ల నాణ్యత లోపం లేకుండా బ్రిడ్జిని నిర్మించాలని వర్క్ ఇన్స్పెక్టర్ నరసింహారావు ను ఆదేశించారు.

# సిపిఎం రైతు సంఘం నాయకులు లకావత్ శ్రీను మృతి





## శ్రీను మరణం సిపిఎం కు తీరని లోటు:ఐలయ్య

## పార్ధివదేహానికి రాజకీయ,కమ్యూనిస్ట్ పార్టీల నాయకుల నివాళి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని మాచినపేట గ్రామ నివాసి సిపిఎం మండల కమిటీ సభ్యులు లకావత్ శ్రీను శుక్రవారం గుండెపోటుతో మరణించారు. లకావత్ శ్రీను మరణించిన సమాచారం అందుకున్న పలువురు రాజకీయ,కమ్యూనిస్టు పార్టీల నాయకులు శ్రీను పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.సిపిఎం సీనియర్ నాయకులు కాసాని ఐల్లయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాచినపేటలోని శ్రీను నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహంపై సిపిఎం పార్టీ జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. సిపిఎం నాయకులు ఐలయ్య,కనకయ్య లు మాట్లాడుతూ శ్రీను చిన్ననాటి నుంచి వామపక్ష భావాలకు అకర్షితుడై నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు నిలిచారన్నారు. గిరిజనులకు రైతంగా సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన సందర్భాలను గుర్తు చేసుకున్నారు.సిపిఎం పార్టీ కార్యక్రమాలకు,పార్టీ విస్తరణ కొరకు కృషి చేసిన శ్రీను మరణం పార్టీకి తీరని లోటని,బాధాప్త హృదయంతో విప్లవ జోహార్లు అర్పించారు.శ్రీను కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేసారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి లకావత్ శ్రీను పార్థివదేహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, భూక్యా వీరభద్రం, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,కూన్సత్ ధర్మ, వీర్ల రమేష్, మండల కార్యదర్శి యాస నరేష్, లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి వంకుడోత్ కొబల్,వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు,గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వంకుడోత్,అమర్ సింగ్,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగీలాల్ నాయక్, ధరవత్ రాంబాబు, లచ్చు నాయక్, సిపిఎం మండల కమిటీ సభ్యులు భానోత్ మధు, గార్లపాటి వెంకటి, భానోత్ ఇశ్రా, గడిదేశీ కనకరత్నం, వల్లమల్ల చందర్ రావు, ఉడల వెంకటేశ్వర్లు, గోవిందు,కోటేశ్వరరావు, సుగుణ, తోట నాగేశ్వరావు, రూప, బోడ అభిమిత్ర, సీతారాములు, సూర్య, శంకర్, సొసైటీ చైర్మన్ చీమలపాటి బిక్షం, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథ మండల కార్యదర్శి భానోత్ ధర్మ తదితరులు ఉన్నారు.

# నేడు ఆటోల బందును జయప్రదం చేయండి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఆటో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నేడు నిర్వహించ తలపెట్టిన ఆటో బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆటో కార్మికుల సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది . ఈ మేరకు స్థానిక కొత్త బస్టాండ్ సెంటర్ లో శుక్రవారం జరిగిన ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ సమావేశంలో నాయకులు బంధం నాగయ్య, షేక్ యాకుబ్ షావలి, తాళ్లూరి కృష్ణ, మద్ది మల్లేష్, పాల్గొని మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయని ఎడల ఆటో సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రేపు తలపెట్టిన ఆటో క్యాబ్ వ్యాన్ తదితర వాహనాల బంద్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ బందును భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఆటో వ్యాన్, టాక్సీ, వాహనాలన్నీ బందులో పాల్గొనాలని, జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.గత ప్రభుత్వం మోటార్ కార్మికుల సమస్యలను విస్మరించిందని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని సమస్యలను పరిష్కరిస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చిన అమలు చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఆటో మెయింటెనెన్స్ కోసం సంవత్సరానికి 12 వేలు, మహాలక్ష్మి పథకం ద్వారా నష్టపోతున్న వారికి నెలకు రూ 6వేలు చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ ప్రభుత్వమే చెల్లించాలి. రూ 5 లక్షల ప్రమాద బీమా ను వెంటనే రెన్యువల్ చేసి రూ 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో విజయ్ వంశీ, మోష, వినోద్, రాజు,చోటు, సత్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది





## పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తొలుత అనంతోగు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అదనపు నూతన తరగతి గదుల కొరకు రూ 1కోటి 80 లక్షలతో, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు రూ 82 లక్షల 50 వేలు, రూ 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న పాతూరు నూతన గ్రామపంచాయతీ కార్యాలయానికి, పాతూరు బీటీ రోడ్డు కలవర్టు పనులకు రూ 1 కోటి 25 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామ నరసయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ పాలనలో రైతులకు సముచిత ప్రాధాన్యం ఉంటుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన ఏడాది కాలంలో మహిళలకు పెద్దపీట వేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, ఏకకాలంలో రూ 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అన్నారు. నిరుపేదఅట్టడుగున ఉండి బడుగు బలహీన అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వ అందజేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో మూడు రంగుల జెండా మోసి పార్టీ గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని వారికి ఉన్నత గౌరవం కల్పిస్తానని, రానున్న పంచాయతీ ఎన్నికల్లో అవకాశాలు కల్పించి వారిని గెలిపించే బాధ్యత తమదన్నారు. తదనంతరం రైతు వేదికల తాసిల్దార్ శకుంతల ఆధ్వర్యంలో 25 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ, మహిళా శక్తి కొత్త సంఘాల ఏర్పాటు కు కోటి రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం

## రైతులకు పలు సూచనలు చేసిన డిఈ కృష్ణ



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని రామచంద్రపురంలొ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.రామచంద్రపురం గ్రామంలోని రైతుల పొలాల్లో విద్యుత్ మోటార్లు,ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించారు.పొలం బాట కార్యక్రమాన్ని ఉద్దేశించి కొత్తగూడెం డివిజనల్ టెక్నికల్ ఇంజనీర్ కృష్ణ రైతులతొ మాట్లాడుతూ రైతులు తమ విద్యుత్ మోటార్లకు కెపాసిటర్లు ఏర్పాటు చేయడం వలన కలిగే ఉపయోగాలు తెలిపారు.మోటార్ లకు ఆటో స్టార్టర్లు పెట్టడం వలన విద్యుత్ మోటార్లు కాలిపోయే ప్రమాదం ఉందని అందువల్ల ఆటో స్టాటర్లను ఏర్పాటు చేయవద్దని సూచించారు.మోటార్లు ఆన్ చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియచేసారు. రైతులు అక్రమంగా విద్యుత్ కనెక్షన్ ల ద్వారా వ్యవసాయ మోటార్లు నడుపవద్దని, విద్యుత్ శాఖ అధికారులకు డబ్బులు చెల్లించి రశీదు తీసుకొని సర్వీస్ రెగ్యులరైజ్ చేసుకోవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రవికుమార్, ఏఈ సతీష్, సబ్ ఇంజనీర్ ప్రవీణ్, విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కళాజాతతో బ్యాంకుల సేవల ప్రచారం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు 2025 జనవరి ఒకటి నించి తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు గా మారనుందున కళాజాత బృందంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గం పరిధిలోని టేకులపల్లి మండలంలోని సులానగర్ గ్రామంలో కళాజాత ద్వారా ప్రచారం నిర్వహించారు. స్థానికుడు అజ్మీర శివ, ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ వీరన్న, ఉపేంద్ర, జ్యోతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేశారు. మెజీషియన్ జానపద గీతాలు కామెడీ జోడించి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా ప్రధానమంత్రి సురక్ష, బీమా, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్, హెూటల్ పిన్చిన పథకం, సైబర్ నేరాలు, మైక్రో ఫైనల్స్, ప్రైవేటు కంపెనీలు, ప్రైవేట్ ఫైనాన్స్, చీటి పాటలు డబ్బులు తీసుకుంటే వడ్డీకి వడ్డీ పడి మనల్ని మోసం చేస్తారని ఆఫీసర్ వీరన్న వివరించారు. దీనితోపాటు రైతులు సకాలంలో రుణాలు కట్టండి, వడ్డీ రాయితీ పొందండి మహిళలు సకాలంలో డబ్బులు కడితే సంఘాలకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని వివరించారు. కళాకారులు విభూతి బ్రదర్స్ కల్చరల్ సొసైటీ విభూతి శ్రీనివాసరాజు, వై చిరంజీవి పాల్గొన్నారు.

# సామాజిక దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలకు సమాంతర న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఆయన చేసిన కృషి అమోఘమని ఆయన ఓ సామాజిక దార్శనికుడని మాల మహానాడు మండల అధ్యక్షుడు బడుగు శంకర్ అన్నారు. శుక్రవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పునస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి కాలం అంబేద్కర్ యుగం, అంబేద్కర్ జీవన గాథలు వ్యక్తిత్వ నిర్మాణ శిల్పం లో దాగి ఉందన్నారు. సమాజంలో తాడిత, పీడిత, వెనుకబడిన తరగతుల ప్రజల హక్కుల రక్షణ కోసం ఆయన భారత రాజ్యాంగంలో చట్టాల రూపంలో పొందుపరిచారన్నారు. దాని ద్వారానే ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, మంగయ్య, పోతురాజు, రాయి రాజా, రాజారావు, బాలకృష్ణ, గణేష్, నరేందర్, వినోద్, నాగబాబు, దాస్, అరవింద్, వంశీకృష్ణ, చరణ్, అఖిల్, సాయి, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడు బలవన్మరణం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండల కేంద్రంలోని డబల్ బెడ్ రూమ్ సముదాయంలో శుక్రవారం జరిగింది. స్థానిక ఎస్సై రతీష్ తెలిపిన వివరాల ప్రకారం డబల్ బెడ్ రూమ్ లో నివాసముంటున్న చింతా నరసింహారావు చిట్టెమ్మ దంపతుల కుమారుడు చింత మహేష్(20)శుక్రవారం తెల్లవారుజామున డబుల్ బెడ్ రూమ్ వెనుకాల ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. యువకుడు చింత మహేష్ మృతిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం 7, డిసెంబర్ 2024

## బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి




**ఇల్లందు సూర్యా (మేజర్ న్యూస్)-** భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ భీం రావుఅంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని టిఆర్ఎస్ పట్టణ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ ఫౌండర్ దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను, అనితర సాధ్యమైన కృషిని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాతగానే కాకుండా సామాజిక సామరస్యానికి కృషి చేసిన వ్యక్తి అని కొడియాడారు దళిత కుటుంబం నుంచి వచ్చి అణగారిన వర్గాల ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంతో భారత రాజకీయాల్లో అత్యంత ముఖ్యమైన వ్యక్తులలో ఒకరిగా అంబేద్కర్ నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ సీనియర్ నాయకుడు సిలువేరి సత్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్.రాజు, జిల్లా మహిళా ఇన్చార్జ్ సింధు తపస్వి,పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, అబ్దుల్ జబ్బర్, గిన్నారపు రాజేష్,ఎస్కె సర్దార్,, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె ఘాజి, మునిగంటి శివ, పాలడుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలుచోట్ల బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని మండల కేంద్రంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి హెచ్ఎం లక్ష్మీ నరసయ్య పూలమాల వేసి నివాళు లర్పించారు. మండల కేంద్రం లోని సాంఘీక సంక్షేమ వసతి గృహంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాల మహానాడు మండల అధ్యక్షులు బుడిపుడి ప్రభాకర్ పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అని,సమాజంలోని ప్రతి వ్యక్తికి ఆదర్శప్రాయుడని తెలిపారు. భారతదేశానికి దిక్సూచిగా నిలిచిన రాజ్యాంగాన్ని రచించి,రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మద్దిశెట్టి శ్రీనివాసరావు,సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా,మాల మహానాడు మండల నాయకులు ఇల్లంగి తిరపతి,ఏఐటీయూసీ నాయకులు గార్లపాటి శివకృష్ణ,గార్లపాటి వీరభద్రం,షేక్ బుడెన్, ప్రతాప్, సురేష్, యోహాన్, జగన్నాధం, సుందర్, వెంకటేశ్వర్లు, రామారావు, నాగయ్య, శివ, లక్ష్మణ్, మాణిక్యం, రమణ, నాగమణి, లలమ్మ, అరుణ, కమలాకర్, రవికాంత్, మురళీ, అన్వేష్, విజయ్, శివ, నరసింహారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నూతన సభ్యులకు సన్మానం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా భూక్యా ఈశ్వర్ నాయక్ ఇల్లందు నియోజకవర్గ, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ గణేష్ నాయక్ యువజన కాంగ్రెస్ టేకులపల్లి మండల అధ్యక్షులు గా మూడ్ పవన్ ఆన్లైన్ ద్వారా ఎన్నుకున్న వారిని ఎమ్మెల్యే కోరం కనకయ్య శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మమ్మల్ని ఎన్నుకోడానికి కృషి చేసిన మిత్రులు, శ్రేయోభిలాషిలు, సన్నిహితులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.టేకులపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి పాటుపడుతూ, పని చేస్తాం అని వారు అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోరం సురేందర్,జిల్లా మహిళా ఉపాధ్యాయులు మండల రజిని, ,మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్,మాజీ సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, మండల నాయకులు భూక్యా చందర్ సింగ్.ఈది గణేష్, పోషాలు, రెడ్యానాయక్, లక్కినేని శ్యామ్, నర్సింగ్ లక్ష్మయ్య, మధు,బన్సీ, కోటి, విజయ్, మురళి, బికులాల్, సుదీప్, సర్దార్, బానోతు రవి, కోరంహనుమంతు, మధుబాబు, రజియా బేగం, సరిరాం,బొడ్డు అశోక్, శివ, ఉద్దై, రావూరి సతీష్, సునీల్, గోవర్ధన్, కోటి, సురేందర్, వెంకట్, మంగీలాల్, వెంకన్న, , శేఖర్, రాందాస్, కళ్యాణ్, క్రాంతూ, మోహన్, ఇతర నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల, కష్ట జీవుల, కార్మికుల పార్టీ సిపిఐ

### త్యాగాలతో నిర్మితమైన సిపిఐకి ఎదురు లేదు

### ప్రజాబలంతోనే వందేళ్లు మనగలిగాం

### కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు ప్రజల్లో మమేకమై సేవలందించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

### 50 కుటుంబాలు సిపిఐలో చేరిక



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా అజేయంగా నిలుస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పునరుద్ఘాటించారు. శుక్రవారం స్థానిక పాత పాల్వంచ బొడ్రాయి సెంటర్ లో జరిగిన సీపీఐ 1వ, 2వ వార్డ శాఖల సమావేశం ఎస్ ఏ రెహమాన్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత నూతనంగా ఏర్పాటు చేసిన అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐది వందేళ్ల చరిత్ర అని మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలందించేందుకు పురుడుపోసుకున్న పార్టీకి ప్రతినిధులుగా పనిచేయడం అదృష్టంగా కార్యకర్తలు భావించాలన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి ఎదురులేదని, ఇది ప్రజలకు అందించిన సేవల ఫలితమేనన్నారు. ప్రజా సమస్యల పరిస్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని, స్థానిక శాసనసభ్యులు కూనంనేని నాయకత్వంలో నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. డిసెంబర్ 26 నాటికి పార్టీ వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన వందేళ్ల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించాలని, ప్రతి గ్రామం, బస్తీలో ఉత్సవాలు ఘనంగా జరిగేలా ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పాత పాల్వంచ కు చెందిన 50 కుటుంబాలు సిపిఐలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు, వీ పద్మజ, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు ఎస్ కే జానీమియా, రాజు, శనగారపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, వై వెంకట్రామయ్య, మన్నెం వెంకన్న, ఆవుల సతీష్, జకరయ్య, జ్యోతుల రమేష్, కృష్ణ, కరీం, మస్తాన్, లక్ష్మి, పద్మ, రమ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులే కాదు... మేమూ మనుషులమే...



### మా బిడ్డలను చంపితే పట్టించుకోరెందుకు?

### పౌర హక్కుల సంఘాలు ప్రజల పక్షమేనా?

### హక్కుల సంఘాల తీరుకు ఆదివాసీల నిరసన

### హక్కుల సంఘాల దిష్టిబొమ్మ దగ్ధం



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** పౌరహక్కుల సంఘాల తీరుపై ఆదివాసీలు మండిపడ్డారు. మావోయిస్టులవే కాదు మావీ ప్రాణాలే మా బిడ్డలను మావోయిస్టులు హత్యలు చేస్తుంటే ఎందుకు స్పందించరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్ల మండల కేంద్రంలో బుధవారం ఆదివాసి యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పౌర హక్కుల సంఘాల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడ ఎన్కౌంటర్ జరిగినా అది బూటకమని నిజాలు నిగ్గు తేల్చాలని గొంతెత్తి అరిచే పౌర హక్కుల సంఘాల నేతలు అమాయక ఆదివాసి, దళిత బిడ్డలను ఇన్ ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు హత్య చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. దళిత బిడ్డ పల్లెపాటి రాధను పోలీసులకు సమాచారం చేరవేస్తుందని నెపంతో అత్యంత దారుణంగా చంపి ఆమెకు ఇన్ ఫార్మర్ ముద్రవేశారని, ఆదివాసీ యువకులు ఉయిక అర్జున్, రమేష్ లను నరికి చంపారని, ఈ హత్యలు పౌరహక్కుల నేతల కళ్ళకు కనపడడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాజేడు మండలానికి చెందిన ఇల్లందుల యేసు మావోయిస్టులో అమర్చిన ల్యాండ్ మైన్ కు బలయ్యాడని ఇలా చెప్పుకుంటూ పోతే మావోయిస్టుల చర్యల వల్ల ఎందరో అమాయకులైన ఆదివాసీలు, దళితులే బలయ్యారన్నారు. మావోయిస్టులకు చీమకుట్టినా స్పందించే పౌర హక్కుల సంఘాల నేతలు అమాయకులను మావోయిస్టులు హత్య చేసినప్పుడు తేలు కుట్టిన దొంగల్లా ఎందుకు ప్రవర్తిస్తున్నారని అన్నారు. పిఎల్జిఎ వార్షికోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో చర్ల మండలంలోని మారుమూల గ్రామాల ఆదివాసీలు మావోయిస్టులకు, పౌర హక్కుల సంఘాల నేతలకు వ్యతిరేకంగా వందలమంది ఆదివాసీలు, దళితులు ఈ నిరసన ప్రదర్శన నిర్వహించడం జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## ఆటోల బంద్ ను జయప్రదం చేయండి

### తోడేటి నాగేశ్వరరావు,కొక్కు సారంగా పాని



**ఇల్లందు టౌన్, సూర్య ( మేజర్ న్యూస్)-** మహాలక్ష్మి పథకం ఫ్రీ బస్సు వలన నష్టపోయిన ఆటోడ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాలు తలపెట్టిన ఆటోల బందును జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల ఆటో, మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు)రాష్ట్ర అధ్యక్షులు తోడటి నాగేశ్వరరావు,ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు.శుక్రవారం ఇల్లెందు కొత్త బస్టాండ్,పాత బస్టాండ్, జగదాంబ సెంటర్లలో ఆటో అడ్డాల వద్ద పోస్టర్స్, కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వలన ఆటో కార్మికులు కుటుంబాలు పోషించుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ 15వేలు ఇవ్వాలని, ఆటో, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, 2019మోటారు వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, ప్రైవేట్ ఫైనాన్షియర్ల దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల ఆటో , మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటీ వెంకటేశ్వర్లు,ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. ధనంజయ, సాదిక్ రెహమాన్,నవీన్, రాజు,చిన్ను, సీతారాములు, అశోక్, కిన్నెర రమేష్, బావ్ సింగ్, అన్నం వెంకటేశ్వర్లు, కృష్ణ, నరసింహ, కునుసోత్ వీరన్న, తోకల ప్రభాకర్, కల్తీ కోటేశ్వరరావు, వాసం అనిల్, బండి సురేష్, చందర్, మూర్తి, కమల్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో అంబేద్కర్ 68వ వర్ధంతి

### ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ నగర్ వాసులు

### ముఖ్య అతిథులుగా ఎస్సై మాలోత్ రమాదేవి -మాజీ జిఎం ఆనందరావు



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలో అంబేద్కర్ 68 వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శుక్రవారం అంబేద్కర్ నగర్ లో ఉన్న విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి ,సింగరేణి మాజీ జిఎం ఆనంద్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. హాజరైన అతిథులు అంబేద్కర్ విగ్రహానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "భారత దేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పీడిత ప్రజల కోసం ఎంతో త్యాగం చేశారని ,అనేక హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచి అందరికీ సమాన న్యాయం చేశారని, అందరం వారి అడుగుజాడల్లో నడవాలని, తాము ఉద్యోగాలలో కొనసాగుతున్నమంటే రాజ్యాంగఫలమేనని అన్నారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు మాట్లాడుతూ అంబేద్కర్ తన అపారమేదస్సుతో ఓటు హక్కు కల్పించారని" దానివలన ఎవరైనా సరే వార్డు మెంబర్ నుండి పై స్థాయి ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు అంటే ఆయన చలవేనన్నారు. నేటికీ దళితులపై పేదవర్గాలపై ఆధిపత్యదారుల దాడులు జరుగుతూనే ఉన్నాయని" వాటి నిర్మూలన కోసం సమాజమంతా కలిసి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, సిపిఐ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు బొడ్డు కేశవరావు ,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతలపూడి రాజశేఖర్, కత్తి వెంకన్న ,గుండేటి వెంకట రాములు, కనుకుంట్ల నిర్మల, సిరిగిరి మురళి ,అంబేద్కర్ వాదులు మంద రాజు ,తడికమల్ల దిలీప్ , మీరాభి, కేసు పాక వెంకటేశ్వర్లు, మురిపిటి రాములు ,వేల్పుల రాజు, మంద చంటి, కొండ్రు వెంకటేశ్వర్లు ,గుండేటి రాములు, దంసలపూడి గాంధీ ,ఈట సాయికుమార్, కత్తి కృష్ణ, బిక్కులాల్, చిమట నాగేశ్వరరావు ,శ్రీకాంత్, కాకటి బాబు, చర్ల నవీన్ ,తోకల వెంకటేశ్వర్లు ,కత్తి సూర్యనారాయణ, కత్తి వెంకట్, శీల పోగు సురేష్, కాకటి తిరుపతయ్య, వేల్పుల సంతోష్ ,గుండేటి దుర్గ, రమేష్ వజ్జా జాను ,కత్తి నరసింహారావు, కుక్క ముడి ప్రసాద్, కృష్ణవేణి ,వెంకటమ్మ, షకీలా, పుల్లమ్మ, ఉమా, మెర్సి, రాధా, దుర్గా, రేణుక సంతోషం అరుణ భవాని నందిని, హన్సిక, జగదీష్ ,గోపి, పాల్గొన్నారు.

## పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) –** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శుక్రవారం జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాత కేసులలోని వారెంట్లు అమలుపరచాలని, లేనియెడల జామీను దారులకు నోటీసుల ద్వారా కోర్టుకు పిలిపించాలని, ముద్దాయిలకు సమన్లు త్వరితగతిన అందజేయాలని పోలీస్ స్టేషన్ల వారీగా సమీక్షించి ఆదేశించారు. చెక్కు బౌన్స్ కేసులలో కూడా వారంట్ల అమలుపరిచే బాధ్యత,నోటీసులు ముద్దాయిలకు అందించే బాధ్యత పోలీసు అధికారుల లేదని గుర్తు చేశారు. గంజాయి కేసులలో వారంట్ లు అమలుపరచాలని లేదా జమీదారులకు నోటీసులు ఇవ్వాలని సూచించారు. గంజాయి కేసులలో వేరే రాష్ట్రంలోని వారికి బెయిల్ మంజూరు చేయకూడదని తెలిపారు. ఆర్ అండ్ బి అధికారులతో కొత్తగూడెం కోర్టులు మణుగూరు ఇల్లందు కోర్టులోని జరుగుచున్న జరగబోయే అదనపు నిర్మాణాల గురించి సమీక్షించి,త్వరితగతిన పూర్తిచేయాలని టెండర్లు ఇవ్వని వారికి త్వరితగతిన టెండర్లు పిలిచి నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏ. సుచరిత, రెండవ అదనపు జ్యాడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే. సాయి శ్రీ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి, ఏపీపీవోలు ఎన్.లావణ్య, జి.నాగలక్ష్మి, బి. విశ్వశాంతి , కొత్తగూడెం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెల్లండి వెంకటేశ్వరరావు, ఐ నాగేశ్వరరావు, సురేష్, జిల్లా కలెక్టర్ ఆఫీస్ నుండి సి సెక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ యాదవ్,కొత్తగూడెం డి.ఎస్.పి అబ్దుల్ రహమాన్, ఇల్లందు డిఎస్పి చంద్రబాబు, పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, ఎక్సైజ్ డిఎస్పి కరంచంద్, ఖమ్మం జిల్లా జైలరు శ్రీధర్, భద్రాచలం స్పెషల్ జైలర్ ఉపేందర్, ఇల్లందు జైలర్ చంద్రశేఖర్, కొత్తగూడెం, పాల్వంచ, యెల్లందు, మణుగూరు,భద్రాచలం డివిజన్ల సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్లు ఏఎస్ఐలు, కోర్ట్ కానిస్టేబుళ్లు కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎన్.వీరబాబు. పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

### సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం క్లబ్ లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో మున్సిపల్ కౌన్సిలర్ ,సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి కలిసి 23 వ వార్డు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మిత్రపక్షాల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతుందని చెప్పారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చి, ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇవ్వలేదని, డబల్ బెడ్ రూమ్ ఇల్లు పేదలకుఎండమావిగా మారాయని, మూడు ఎకరాలభూమి ఎవరికి ఇచ్చారో తెలియదని, కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ ఎంతమందిని చేశారో కూడా తెలియదన్నారు. గత పది సంవత్సరాలకాలంలో ఏ ఒక్క పేదవాడికి రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్ని రంగాలను నిర్వీర్యం చేయడం జరిగిందని అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చినకాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపించారని చెప్పారు. ఆరు హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉచిత బస్సు , 200 యూనిట్లు ఫ్రీ కరెంటు, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రూ 2 లక్షల రుణమాఫీ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా పేదలకు ఐదు లక్షలతోఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి నడుం బిగించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో సమగ్ర అభివృద్ధి సాధించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి మంత్రి వర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, తలుగు అనిల్, తంగెళ్ల లక్ష్మణ్, పల్లపు లక్ష్మణ్, వనచర్ల విమల ఇతర కౌన్సిలర్లు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి : పర్వతనేని వరప్రసాద్



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్)–** అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పర్వతనేని వరప్రసాద్ అన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి అత్యున్నత విలువలను అందించిన అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ విశేష కృషి చేసారని, దేశ సమైక్యతకు పునాది వేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. సమాజంలో పేరుకుపోయిన అసమానతలు రూపుమాపేందుకు ఆయన చూపిన చొరవ ఆమోఘమైనదన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావమైందని, తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం తెలంగాణ నూతనంగా నిర్మించిన తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేసారు. నేటి యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి అందరం కృషి చేయాలని అయన కోరారు.

## వడ్డెర కులాన్ని ఎస్టీలో చేర్చాలి

### ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు పిలుపు మేరకు వడ్డెర ఎస్టి సాధనకై ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా శుక్రవారం నియోజవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. తదనంతరం రాష్ట్ర ,జిల్లా నాయకులు మాట్లాడుతూ అణగారిన తెలంగాణ వడ్డెర నవ్య తెగ గత 44 సంవత్సరాలుగా ఎస్టి డిమాండ్ కోసం పోరాడుతున్నాన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి వడ్డెర కులాన్ని ఎస్టీ లో చేర్పిస్తామని బహిరంగ సభలో ప్రకటించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని అన్నట్లు గుర్తు చేసారు.వినతి పత్రం అందించిన వారిలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు ముద్దంగుల శేఖర్, పాల్వంచ మండల అధ్యక్షులు ఆలకుంట శోభన్, కొత్తగూడెం నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు గోగుల ప్రేమ్ కుమార్, సంపంగి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థపై రేవంత్ సర్కారు నిర్లక్ష్యం

### విద్యార్థుల సమస్యలను చూడడానికి వెళ్లిన నేతలను అనుమతించని హాస్టల్ వార్డెన్




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** గురుకులాల్లో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూడడానికి బిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎన్ ఎన్ రాజు , జిల్లా నాయకురాలు సింధు తపస్వి తదితరులు స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాల కు వెళ్ళగా వారిని లోపలికి వెళ్ళనీయకుండా సిబ్బంది గేటుకు తాళాలు వేశారని, కనీసం గేట్లు తెరవకుండా నిర్లక్ష్యపు సమాధానాన్ని ఇవ్వగా రాజు సింధు తపస్వీ , నాయకులు గిన్నారపు రాజేష్ సత్తాల హరికృష్ణ, రాహుల్ గౌడ్, అఖిల్ మహర్షి, వినయ్ గౌడ్ ముఖేష్ ,పుష్ప లు పాఠశాల ముందు బైఠాయించి ప్రిన్సిపల్ డౌన్ సిఎం డౌన్ డౌన్ నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగావారు మాట్లాడుతు గురుకుల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని, పాఠశాలలోకి పోకుండా గేటుకు తాళాలు వేయడం దుర్మార్గమని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకుల లో ఇన్ని జరుగుతున్న ముఖ్యమంత్రి స్పందించకపోవడం ఏమిటని, ఇంకా ఎన్ని రోజులు తమ పిల్లల బతుకులతో ఆడుకుంటారని వారు ప్రశ్నించారు. విద్యాశాఖ మంత్రి లేని కారణంగానే రాష్ట్రంలో విద్యావ్యవస్థ సర్వనాశనం అవుతుందన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకుండానే రేవంత్ సర్కార్ ఏడాది కాలంగా పరిపాలన కొనసాగించిందని, ఇప్పటికైనా గురుకులాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన తెదేపా నాయకులు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆరెం రామయ్య రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి మాలవేసి వందనం చేశారు. ఆరెం రామయ్య మాట్లాడుతూ అంటరానితనం కులవివక్షను రూపుమాపాలని అంబేద్కర్ అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ప్రత్యక్షంగా తాను సమాజంలో ఎదుర్కొన్న సంఘటనలను మరెవ్వరికీ జరగకూడదనే దృఢ సంకల్పంతో ప్రజలను చైతన్య పరిచారని తెలిపారు. ఈ దేశపు తొలి న్యాయశాఖ మంత్రిగా అనేక సంస్కరణలు తెచ్చారని, ఆయన మేధోసంపతితో రాజ్యాంగాన్ని రూపొందించి ప్రతి పౌరునికి హక్కులు కల్పించారని పేర్కొన్నారు. అ మహనీయుని ఆశయాలు సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చలమల గోవిందు, రోకటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రాయల వారి వివాహ వేడుకలో పాల్గొన్న రైతు సంఘం నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) మండల పరిధిలోని మల్కారం గ్రామపంచాయతీ లచ్చాపురం గ్రామంలో రాయల వారి వివాహ వేడుక కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పామాయిల్ రైతు సంఘం నాయకులు అంకత ఉమామహేశ్వరరావు పాల్గొని వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు వివాహ వేడుకలో సీనియర్ నేత అంకత ఉమామహేశ్వర రావు తో పాటు మల్కారం మాజీ సర్పంచ్ కొనుసోతు రూప్ సింగ్, నల్లపు నాగేంద్రరావు,ధనరాజ్, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## రావు వారి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గట్టు మల్లేశ్వర స్వామి భ్రమరాంబ మల్లేశ్వర స్వామి ఆలయ బాధ్యులు రావు గంగాధర్ రావు లక్ష్మీ ప్రసన్న దంపతుల కుమారుడు రావు రవిశంకర్ సౌజన్య దంపతుల ముద్దుల తనయుడు రావు వంశాంకుర చిరంజీవి శౌర్య పుట్టినరోజు వేడుకలు గురువారం రాత్రి సాయన్న రావు పాలెం గ్రామంలో రావు వారి ఇంట ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ విచ్చేసి పుట్టినరోజు వేడుకలలో సందడి చేశారు. భారీ కేకును కట్ చేయించి చిరంజీవి శౌర్యకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో ఎమ్మెల్యే జారే తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న శెట్టి యుగంధర్, కక్కిరాల రమేష్, పర్వతనేని ప్రసాద్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, ఎర్ర గొర్ల రాదయ్య, రావు రాంబాబు,మడకం రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్, రామవరం శాఖ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ జరిగింది. శుక్రవారం రామవరం జామ మసీదు లో పవిత్ర శుక్రవారం నమాజ్ సందర్భంగా పేదవారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా విభాగం కార్యదర్శి మాట్లాడుతూ పేదవారికి సేవ చేసే అవకాశం కలగడం అదృష్టం అని, ప్రతిఒక్కరూ ఇలా సేవ చేసే అవకాశం కలిగితే తప్పకుండా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు మాజిద్ రబ్బానీ, షేక్ ఆలం, ముహమ్మద్ షమీం, హాఫీజుద్దీన్ , మసీదు అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ-సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరసన దీక్షలు





కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)– సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 33 జిల్లాలలో రిలే నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది. దీని లో భాగంగా భద్రాద్రి, కొత్తగూడెం జిల్లాలోని సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ వద్ద ధర్నా శిబిరంలో శుక్రవారం రిలే నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు రెగ్యులర్ చేస్తామని, ప్రభుత్వం వచ్చిన నెల రోజుల్లోనే సచివాలయానికి పిలిచి తమ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకపోవడంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. తమ ప్రధానమైన డిమాండ్ సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని , అప్పటివరకు తక్షణమే బేసిక్ పే అమలు చేయాలన్నారు. రీ ఎంగేజ్ విధానాన్ని తీసివేయాలన్నారు. ఈనెల 6, 7, 8 ,9 తేదీలలో రిలే నిరసన దీక్షలు చేపడతామని, 9వ తేదీ వరకు ప్రభుత్వము స్పందించకపోతే 10వ తేదీ నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి చందు బట్టు, మహిళా అధ్యక్షురాలు తులసి, కార్యనిర్వహక అధ్యక్షుడు సిద్దు, సలహాదారులు సురేష్ శ్రీరామ్ కోశాధికారి కిషన్, జయ బాబు, విజయ్, దుర్గారావు, పద్మ, భద్రమ్మ ,పార్వతి, అర్జున్ ,కిషన్, భాస్కరరావు సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**ఎమ్మెల్యే కూనంనే నికి వినతి పత్రం అందజేసిన టియూసిఐ నాయకులు**



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుకై కృషి చేయాలని, జీవో నెంబర్ 22 గెజిట్ చేసి వేతనాలు పెంచాలని టియూసిఐ నాయకులు కోరారు. ఈ మేరకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కి శుక్రవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం టి యు సి ఐ. పి ఎస్ సి డబ్ల్యూ రీజియన్ అధ్యక్షుడు పెద్ద బోయిన సతీష్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఖాళీ క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికుల కేటాయించాలని,సులబు తోటమాలి. కోల్ ట్రాన్స్పోర్ట్ తదితర రంగాల కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈనెల 9 నుండి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే ను కోరడం జరిగిందని తెలిపారు. కోల్ బెల్ట్ ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు అందరు కూడా కాంట్రాక్ట్ కార్మికుల ఓట్ల ద్వారా గెలుపొందారని ఈ కార్మికుల దయానియా పరిస్థితిని అర్థం చేసుకొని వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలన్నారు. బెల్ట్ క్లీనింగ్ ఇతర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు అమలు కావడం లేదని వారికి కూడా కనీస సౌకర్యాలు అమలయ్యే విధంగా చొరవ చూపాలన్నారు. సింగరేణి యాజమాన్యం లాభాల వాటా రూ 5వేలు ప్రకటించి ఇచ్చిందని కానీ అందులో అందరి కార్మికులకు రాలేదన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో టి యుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి గోపాల్ రావు పార్టీ నాయకులు ధర్మ రాజశేఖర్ పాల్గొన్నారు.

## పెన్షను, సీఎంపిఎఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి– సీఐటీయూ



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణిలో పనిచేస్తున్న రిటైర్ అయిన కార్మికుల పెన్షను మరియు సీఎం పి ఎఫ్ చెల్లింపులలో తీవ్ర జాప్యమవుతున్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం లోని సీఎం పిఎఫ్ కార్యాలయంలో వాటికి సంబంధించిన అనేక సమస్యలు వెంటనే పరిష్కరించాలని మెమోరండంను కొత్తగూడెం రీజియన్ని సీఎం పీఎం అసిస్టెంట్ కమిషనర్ కనకమ్మ కి అంజేశారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ రిటైర్డ్ కార్మికులు 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన పెన్షన్ ఏరియర్స్, కొత్త పెన్షన్ చెల్లింపు, రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్ చెల్లించక పోవడం వల్ల సింగరేణి వ్యాపితంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెన్షనర్ చనిపోతే వారికి సంబంధించిన పెన్షన్ పొందటానికి గతంలో ఉన్న వెసులుబాటు కంటే కొత్తగా విధించిన నిబంధనల వల్ల తీవ్ర జాప్యం పెన్షన్ చెల్లింపులో జరుగుతున్నదని ఈ నిబంధనలు సరికావని గతంలో బ్యాంకులో సర్వైవర్ పెన్షనర్ ద్వారా బ్యాంకులో ఎకౌంటు మార్చి నా తర్వాత డెత్ సర్టిఫికెట్ ఇస్తే ఆటోమేటిగ్గా పెన్షన్ వచ్చే సిస్టాన్ని మార్చి మైను అధికారి సంతకం తో పాటు ఇద్దరు గెజిటెడ్ సంతకాలు, బ్యాంకు అధికారుల సంతకాలు చేయిస్తేనే పెన్షన్ ఇచ్చే పద్ధతి వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని, దీనిని వెంటనే సవరించాలని సీఎం పి ఎఫ్ పెన్షన్ మొత్తం వివరాలు ఆన్లైన్లో చేసినందువల్ల ఇలాంటి ఇబ్బందులకు గురి చేయటం సరికాదని ఆయన పేర్కొన్నారు. 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని పనిచేస్తున్న కార్మికులకు పెన్షన్ సిఎం పిఎఫ్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఒక నెలలో పేమెంట్ చేయాల్సింది పోయి నెలల తరబడి తిప్పటం సరైన పద్ధతి కాదని ఈ సమస్యను కూడా వెంటనే పరిష్కరించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచ్ అధ్యక్షులు గాజుల రాజారావు, రాష్ట్ర కోశాధికారి వై వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## బాంగ్లాదేశ్‌లా హిందువులపై దాడులను ఖండించిన హిందూసంఘాలు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – బాంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న అమానవీయమైన సంఘటనలను హిందూసంఘాలు, కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఖండించింది. ఈ క్రమంలో దాడులను ఖండిస్తూ కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూసంఘాలతో పాటు కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్, ఆర్యవైశ్య ప్రముఖులు పల్లపోతు శ్రీనివాస్, వారణాసి సురేష్, నరేంద్రుల రిషి కుమార్, కూర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఏదైనా ప్రజాసంక్షేమమే... తుమ్మల ధ్యేయం...

-ఓపెనింగ్ లే కాదు.. వినియోగంలోకి తేవడం తెలుసు
-హడావిడి శంకుస్థాపనలు చేసింది మీరు.. పూర్తి చేస్తున్నది మేము
-సామాన్య ప్రజలను విస్మరించింది బిఆర్ఎస్ కాదా?
-కల్లూరు మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజదేవి







**కల్లూరు డిసెంబర్ 6 (సూర్య న్యూస్):**
గత ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా సామాన్య ప్రజలను విస్మరించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా? ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంను విమర్శించటం మీకు తగునా..?ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి పై ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించుకుంటుంటే ఓర్వలేక, అసూయతో ప్రభుత్వం పై బురద చల్లుతున్నారని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పై కల్లూరు వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి అన్నారు. సత్తుపల్లి మండలంలోని కృష్టారం గ్రామంలోని మంత్రి తుమ్మలపై కాంగ్రెస్ ప్రభుత్వం పై మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూన్నట్లు అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరు గ్యారంటీల హామీతో అమలులోకి అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలను పూర్తిచేసుకుని ఆరవ గ్యారెంటీ ఇందిరమ్మ ఇళ్ళకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలియదా.? అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో దళితులకు మూడు ఎకరాలు ఇస్తానని ఇచ్చారా?. తెలంగాణ ఉద్యమకారులను విస్మరించిన సంగతి మరిచారా..? నిరుద్యోగ భృతి ఇచ్చారా..? పది సంవత్సరాల పాలనలో ఒక్క తెల్ల రేషన్ కారడైన అందించారా.? ఆసరా కోసం ఎదురుచూసిన వితంతువులు, దివ్యాంగులకు, భరోసా ఎక్కడ కల్పించారు..? కుటుంబ పోషణ కోసం వ్యవసాయ కూలీలుగా మారిన కౌలుదారులకు మీరిచ్చిన గౌరవం ఏంటి.? అబాస్ పాలు చేయడం తప్ప.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నాసిరకం నిర్మాణాలు చేస్తిరి.. ఏడాది తిరక్క ముందే మోకాళ్ళ లోతు నీళ్లు నిలిచే.. ఇదేనా మీరుచేసిన అభివృద్ధి ..?రుణమాఫీ పై ప్రశ్నించే మీకు లెక్కలతో సహా వివరించేందుకు ప్రభుత్వం తరఫున మేము సిద్ధమని అన్నారు. రెండు లక్షల పై దాటిన వారికి సాంకేతిక లోపాల కారణంగా కొంతమందికి రాకపోయి ఉండొచ్చు కానీ.. రుణమాఫీ చేయలేదనటం సమంజసం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వత పరిష్కారాల వైపు పనిచేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వంలాగా ఏ పథకమైన కార్యకర్తల కోసమే అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని అన్నారు.మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పచెపితే లక్షల కోట్ల అప్పులు చూపించి అభివృద్ధి చేయలేదనటం. సంవత్సరం టైం ఇచ్చామంటూ గడువులు విధించడం సీనియర్ నాయకుడుగా మీకు తగునా..?అని అన్నారు. రాజకీయంలో అధికారం సహజమేనని కానీ అహంకార స్వభావం దురదృష్టకరం అన్నారు. ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవంలో తుమ్మలను తప్పు పట్టడం మీకు తగునా అని అన్నారు. ఏ పార్టీలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పనిచేయటమే ఆయన అంతిమ ధ్యేయమని నీకు తెలియదా. అని అన్నారు. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఆయనకు ప్రోటోకాల్ విలువలు తెలియవా? దాని గురించి మీరు మాకు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ చోరవతో నియోజకవర్గంలో 60 రోజుల్లో దాదాపు 156 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందని అన్నారు. సి ఆర్ ఆర్ బి టి రోడ్లు 30 కోట్లు, ఈజీఎస్ 35 కోట్లు, సి ఎస్ ఆర్ 30 కోట్లు, ఎస్సి రోడ్లు 50 కోట్లు, స్కూల్ పిల్లల కోసం కోటి యాభై లక్షలు రూపాయలు, సింగరేణిలో 80% స్థానికులకు ఉద్యోగాలు కల్పించడం జరిగిందని అన్నారు. ఆర్ అండ్ బి రోడ్లకు 52 కోట్లతో ప్రతిపాదనలు పంపామని త్వరలో పూర్తి చేస్తామని అన్నారు. నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి జరిగిందో..? లేదో..? అప్పుడే విమర్శిం చండని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కె.వి.ఆర్ ,సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాపబత్తిని నగేష్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ పరిమి భరత్, మండల యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు, వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ, భాగం ప్రభాకర్ చౌదరి, మట్టా రామకృష్ణా, శ్రీనివాసరావు, మర్సకట్ల బాలశౌరి, మచ్చ వెంకటేశ్వ రరావు, బత్తుల రాము, యాస శ్రీకాంత్, బైర్ల కాంతారావు ,ఎనుముల రాము, ఉబ్బన శ్రీనివాసరావు, బాజీ, నల్లగట్ల కిషోర్,తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# జై భీమ్.... ప్రపంచ మేధావికి జోహార్లు..!!!




**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ అభిమానులు, ఆ మహనీయుడు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పిస్తున్నాం అని అదేవిధంగా రాజ్యాంగ సృష్టికర్త,మరియు మేధావి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత ,ఆర్థికవేత్త ,న్యాయ కోవిదుడు ,రాజా నీతిజ్ఞుడు, ప్రపంచ మేధావి ,దేశానికి దిశ దశ చూపించిన మహానుభావుడు ,ప్రపంచానికి మన రాజ్యాంగాన్ని ఒక రోల్ మోడల్ అని, సమానత్వం కొరకు అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనం అసమానతలు వివక్షలపై అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. కోట్ల మంది జీవితాల్లో వెలుగులు నింపి అక్షరాన్ని ఆయుధంగా మలిసి జ్ఞానాన్ని ప్రపంచ ఎల్లలు దాటించినా మహోన్నత మూర్తి. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశం సుస్థిరంగా ఉందని సమ సమాజ స్థాపన కోసం సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది . చిన్న రాష్ట్రాలతోనే అభివృద్ధి సాధ్యమని చెప్పింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశం కోసం ఎంతో కృషి చేశారని. రాజ్యాంగం రాసి నవభారత నిర్మాణ ఆద్యుడు అని ఈరోజు సంక్షేమ పథకాలు ప్రతి పేద ప్రజలకు అందుతున్నాయి అంటే అంబేద్కర్ మనకు కల్పించిన హక్కు అని. దేశ విదేశాలు తిరిగి రాజ్యాంగాన్ని రచించిన మేధావి, ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయి భవిష్యత్తు తరాలకు తెలియజేయవలసిందిగా మనందరి బాధ్యత అని ఆయన ఆశయాలను సాధిద్దాం,ఆయన జీవితంలో ఎంతో మందికి ఆదర్శం, స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పిన బాటల్లో యువత పయనించాలని నవభారతం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. చింతిరాల నాగభూషణం. కొమ్ము పూలే. మందడి ఇజ్రాయిల్ .కొత్త బాలాజీ రావు.గుగ్గిళ్ళ అశోక్.గద్దల మన్మధరావు. పగిడిపల్లి బాబు. కొరిని ప్రసాదు.పోలెపొంగు నాగేశ్వరరావు. సంగీపుంగు శ్రీనివాసరావు.గద్దల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# వివిధ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

-పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు



**నేలకొండపల్లి సూర్య మెజర్న్యూస్**
మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం డాక్టర్.బీ.ఆర్. అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధన కోసం సాగాలని సూచించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. దళితుల అభ్యున్నతి కోసం చేసిన కృషి జాతి ఎప్పటికీ మరవలేద న్నారు. రాజకీయ ఎదుగుదలకు రిజర్వేషన్ల కల్పించిన గొప్ప నాయకుడు అన్నారు. దేశానికి దిశా నిర్దేశాన్ని చూపిన వ్యక్తి అన్నారు. అన్ని వర్గాల ప్రజల కు సమానమైన హక్కులను కల్పించిన రాజ్యాంగ నిర్మాత అన్నారు.బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి . శ్రీనివాసరావు,మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య,మరికంటి రేణుబాబు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బిఆర్ అంబేద్కర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డా. బి.ఆర్ అంబేద్కర్ అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిలారు సురేష్ అన్నారు. అన్నారు. శుక్రవారం డా. బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బోనకల్ లోని స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి సిపిఎం నాయకత్వం పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును కల్పించి సమాజంలో అందరూ సమానమనే భావనను తీసుకు వచ్చిన మహనీయుడని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరించి చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా పేర్కొన్నారు. ప్రపంచంలో భారత రాజ్యాంగానికి ప్రత్యేక స్థానం గౌరవం ఉందన్నారు ఆయన పొందుపరిచిన రిజర్వేషన్ల విధానాల వల్ల నేడు అనేక సామాజిక వర్గాల ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు శ్రామికుల అభివృద్ధి కోసం తన జీవితాంతం పాటు పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి వీరబాబు, మచ్చ గురవయ్య, ఏసుపోగు బాబు,ఉప్పర శీను, గద్దె రామారావు, షేక్ సిలార్ తదితరులు పాల్గొన్నారు.

# హమాలీ కూలిపనులను అడ్డుకోవడం మానవత్వం కాదు

– రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి

– అర్హత లేని వారికి పని కల్పించాలని కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేస్తున్న నాయకుల పై చర్యలు తీసుకోవాలి

– విలేకరుల సమావేశంలో ఎఫ్.సి.ఐ గోడాం హమాలీల ఆవేదన




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం నగరంలోని ఎఫ్.సి.ఐ గోదాంలో గత 15 సంవత్సరాలుగా హమాలీ కూలీలుగా పనిచేస్తున్నామని, మాకు పని దొరకకుండా సి.ఐ.టి.యు నాయకులు అడ్డుకుంటున్నారని ఇది మానవత్వం కాదని, రెక్కాడితే గాని డొక్కాడని బ్రతుకులు మావి, హమాలీల మధ్య గొడవలు సృష్టించి అన్యాయం చేస్తున్నారని ఎఫ్.సి.ఐ గోదం హమాలీలు ఆవేదనను వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మంలోని ఎప్.సి.ఐ లో కాంట్రాక్టు, కూలీలుగా గత 15 సంవత్సరాలుగా పనిచేయుచున్నామన్నారు. ఐ.ఎన్.టి.యు.సి ట్రేడ్ యూనియన్ లో అనుబంధంగా ఉంటున్నామన్నారు. సదరు కాంట్రాక్టర్ అందరితో పాటు మాకు కూడా పనులు కల్పిస్తున్నాడని అక్కసుతో అతనిపై కక్ష కట్టి సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షుడు యర్రా శ్రీకాంత్ అర్హతలేని 30మందిని పనిలోకి తీసుకోవాలని అతనిపై ఒత్తిడి చేస్తున్నాడని ఆరోపించారు. అదేవిధంగా పనిచేస్తున్న మాకు దిగుమతులు జరగకుండా ఐ.ఎన్.టి.యు.సి, సి.ఐ.టి.యు ల మధ్య గొడవలు సృష్టిస్తూ లారీలను వేరే గోడానికి మళ్ళిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి ఆటంకం కలిగించే విధంగా నిత్యం టెంటు వేసి ధర్నాలు చేసి కాంట్రాక్టర్ ను పనిచేయకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ఎక్కడా లేని రేట్లు ఒప్పుకోమని ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ విషయంలో ఐ.ఎన్.టి.యు.సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, నగర అధ్యక్షులు నరాల నరేష్, సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు యర్రా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సమావేశం జరిగి తీర్మానం చేసుకున్నప్పటికీ దానికి కట్టుబడి ఉండకుండా బయటికు వచ్చి కాంట్రాక్టర్, హమాలీలు, కూలీల మధ్య విభేదాలు సృష్టించి మాకు అన్యాయం చేస్తున్న యర్రా శ్రీకాంత్ పై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఎల్ది సురేష్, రంజిత్, వీరబాబు, వీరేష్, ఏడుకొండలు, మురళీకృష్ణ, కాంట్రాక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో మహిళలు ముందడుగు వేయాలి

–రాజ్యాధికారం, మహిళ రిజర్వేషన్లు, మహిళా కర్తవ్యాలపై నిర్వహించిన సదస్సులో వక్తలు






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల హక్కుల సాధన కోసం , వారి సాధికారతకు అనేక ఉద్యమాలు చేశారని ఆయన స్ఫూర్తితో మహిళలు ముందడుగులు వేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో రాజ్యాధికారం మహిళా రిజర్వేషన్లు బహుజన మహిళల కర్తవ్యాలు అంశంపై వీరనారీమణుల ఆశయ సాధన సమితి నాయకులు త్రివేణి , పుణ్య శ్రీ అధ్యక్షతన సదస్సు జరిగింది. తొలుత ప్రజా కవి , గాయకుడు జయరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళల అభివృద్ధి కోసం తన గురువు పూలే స్ఫూర్తితో ఉద్యమించడంతోపాటు రాజ్యాంగబద్ధహక్కులు మహిళలకు పురుషులతో సమానంగా కల్పించారని తెలిపారు. తరతరాలుగా మహిళల చదువులకు దూరంగా ఉంచితే పూలే మహానుభావుడు మహిళల చదువులకు జీవితాంతం పాటుపడ్డాడని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో నేటి మహిళలు తమ సాధికారత తమ రాజ్యాధికారం కోసం విప్లవాత్మక అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి సలహాదారులు విజయ కుమారి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సగం కన్నా ఎక్కువగా మహిళా ఓటర్లే ఉన్నారని కానీ 16 లక్షల ఓటర్లకు కేవలం మహిళ ఎమ్మెల్యే ఒకరే ఉన్నారని తెలిపారు. రాబోయే కాలంలో మహిళా మణులు 120 నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలుగా గెలుపొందాలని ఆకాంక్షించారు. మహిళలు సామూహిక విజయల ద్వారానే తమ సాధికారతను సాధించగలరని , దీనికోసం ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సమితి మరో గౌరవ సలహాదారులు చల్లపల్లి స్వరూప రాణి ప్రసంగిస్తూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో మహిళ హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు జరిగాయని మన మన పాఠ్యాంశాలలో ఇది ఎక్కడ నమోదు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ను ఒక చట్రం లోనే బిగించారని , మహిళల హక్కుల విషయంలో అంబేద్కర్ ఉద్యమాల గురించి చోటు లేకపోవడం విచారకరమని ఈ విషయంపై అధ్యయనం చేయాలని పిలుపునిచ్చారు. అధ్యాయనం అనంతరం సమస్యల పరిష్కారాల కోసం ఏ విధంగా ముందడుగులు వేయాలి ఏవిధంగా సాధికారత సాధ్యం అనే విషయం అవగతం అవుతుందన్నారు. గైనకాలజీ డాక్టర్ గ్రీష్మ మాట్లాడుతూ స్త్రీ పురుష అనే తేడా లేకుండా మహిళలను చదువుకునేందుకు ప్రోత్సాహం అందజేయాలని , జీవితంలో స్థిరపడాలి అంటే చదువు ముఖ్యమని, చదువుతోనే విజ్ఞానం , వివేకం పెరుగుతుందని తద్వారా మహిళా సాధికారత వైపు మన అడుగులు పడతాయన్నారు. పూలే అంబేద్కర్ లాస్ఫూర్తితో మహిళల రిజర్వేషన్ అంశంలో సబ్ కోటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. మిసెస్ ఇండియా రన్నర్ రన్నర్ ఆఫ్ ఫరహా మాట్లాడుతూ విద్య అనేది మహిళలకు సాధికారత కల్పించే అంశమని కేవలం విద్యుత్ తోనే సరిపుచ్చకుండా అన్ని రంగాలలో ఎదిగితేనే మన సాధికారత సాధ్యమన్నారు. దీనికోసం మహిళలు అంబేద్కర్ స్ఫూర్తితో ముందడుగులు వేయాలని పిలుపునిచ్చారు. వీరనారి మనుల ఆశయా సాధన సమితి అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , లీగల్ అడ్వైజర్ షేక్ నజీమా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ పర్చిన బాటలో నేటి తరం మహిళలు వీరనారి మణుల వలె మన డిమాండ్ల సాధనకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటాలతో పాటు ఇతర నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రాజ్యాంగ పీఠిక పై ప్రమాణం చేశారు . ఈ కార్యక్రమంలో కే. విజయలక్ష్మి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు భద్రు నాయక్ , ఐద్వా మండల నాయకురాలు రాణి , రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య , జ్యోతి , జాన్ బి ,చందు ,విజయ, లలిత, సుభద్ర, నాగేంద్ర ,అరుణ, మాధవి, ప్రియాంక, ఉష, తారా దేవి, సుజాత ,సృజన, రమణి, సంధ్య, చంద్రశ్రీ, జాన్వీ ,కల్పన, బుజ్జి, సుశీల , నంగారా బేరి సలహదారులు బిపి నాయక్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు అఖిల్, రవీందర్ నాయక్ , మురళి, వీరన్న నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## హరి హర సుత అయ్యప్ప క్షేత్రం లో డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని



**వైరాసూర్యమేజర్ న్యూస్ః**
మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు స్వయంగా అన్నం వడ్డించి అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప అని చెప్పి అన్నదానం చేసారు మల్లు నందిని .. మల్లు నందిని మాట్లాడుతూ మండల పూజలలో భాగంగా అయ్యప్పలకు అన్నదానం చేయడం చాలా అదృష్టం గా భావిస్తున్న అని అన్నారు. ఈ అయ్యప్ప గుడి తమకు చాలా సెంటిమెంట్ అని తెలియచేస్తూ భట్టి గారు ప్రతి సారి నామినేషన్ కి వెళ్లే అపుడు ముందుగా ఇక్కడ పూజ చేసిన తర్వాతనే వెళ్లి నామినేషన్ వేస్తారని తెలియచేసారు .. అందుకే మాకు మన వైరా అయ్యప్ప దేవాలయం చాలా సెంటిమెంట్ అని తెలియచేసారు .. మల్లు నందిని గారికి దేవాలయ చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ , ప్రధాన కార్యదర్శి రంగా జనార్దన్ , ఫౌండర్ చైర్మన్ పెనుగొండ రామారావు ,కొప్పురావూరి కృష్ణ మూర్తి , వైస్ చైర్మన్ యాండ్రపూడి శివ శంకర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన నరాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా టిఆర్ఎస్ (డి)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఘన నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఆర్థికవేత్త, న్యాయ కోవిదులు, రాజనీతిజ్ఞుడు, భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక సూత్రధారి అంటరానితనంపై అలుపెరగని పోరు చేసిన భారతరత్న ,భారత ప్రజాస్వామ్య సౌధానికి రాజ్యాంగం తో ప్రాణం పోసిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత ,దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత బోధించు– సమీకరించు– పోరాడు అనే సిద్ధాంతాన్ని ప్రపంచానికి తెలియజేసిన మేధావి అని కొనియాడారు. స్వేచ్ఛ–సమానత్వం సౌభ్రాతృత్వం గూర్చి చాటి చెప్పిన మహనీయుడు అని తెలిపారు.ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రావడానికి దారి చూపిన దేవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు జనం కోసం జీవిస్తే జనములోనే నిలిచిపోతావు అనే సిద్ధాంతాన్ని తెలియజేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.

## ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలి - డాక్టర్ రంజిత్ కుమార్







**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–**
మండల పరిధిలోని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులుకు మానసిక ఒత్తిడి తగ్గించుకొనుటకై ఆత్మహత్యల నివారణకై వారి ఎదుగుదలలో దోహదపడే అంశాలను మనో ధైర్యాన్ని పెంచు కునే మార్గాలను బనిగండ్లపాడు ప్రభుత్వ ప్రాథమిక వైద్య అధికారి డాక్టర్ శ్రీ రంజిత్ కుమార్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం సోదాహ రణముగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్లకు దూరంగా ఉండాలని చిన్నచిన్న ఒత్తిడి లకు లోను కాకుండా ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసించాలని తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చడానికి నేడున్న సామాజిక పరిస్థితుల నుండి దూరంగా ఉంటూ లక్ష్యంపై దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానా చార్యులు రవికుమార్ ఏజీఏ ంట. జి రామారావు అధ్యాపక, అధ్యాపేతర సిబ్బంది, పిహెచ్సి సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను కార్యోన్ముఖులను చేసిన డాక్టర్ రంజిత్ కుమార్ ను కళాశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గద్దె దించే వరకు పోరాటం

## -బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ను గద్దె దించే వరకు పోరాటం సాగుతుందని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అరుద్దాలను వివరిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.మండలం లోని వివిధ గ్రామాలలో ర్యా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అరు గ్యారంటీలు, 66 అబద్దాల గురించి ప్రజలకు వివరిస్తూ విస్తుత ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.అధికారంలోకి రావణానికి కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందని అన్నారు.కాంగ్రెస్ వలన రాష్ట్రంలో పాలన లేకుండా ఉందని అన్నారు. మారింది పాలకులు మాత్రమేనని.. పాలన కాదని ఇన్నారు. కాంగ్రెస్ ను గద్దె దించి వదకు ఉద ఉద్భతం చేస్తామని అన్నారు. ప్రభుత్వం హమీలు అమలు చేయకుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని అన్నారు.మారింది పాఠకులు మాత్రమేనని పాలన కాదని అన్నారు.



కాంగ్రెస్ ను గద్దె దించే వరకు ఉద్యమం ఉద్భతం చేస్తామని అన్నారు. ప్రభుత్వం హమీలు అమలు చేయకుంటే వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ఈ బుద్ధి చెప్పాలని సూచించారు.మండలం లోని పలు చోట్ల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో భువనా దుర్గారావు,కొండ పార్ల ఇస్లాపత్ నాగేశ్వరరావు యం రమేష్ బీరామకృష్ణ జిల్లా సాలు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ పోలీస్ మేడం...

## -ఎస్సై సంధ్యను రివార్డుతో అభినందించిన ఎసిపి రెహమాన్

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :-**

ఆమె పేరు చెబితే దొంగలకు, అక్రమార్కులకు హాడల్ .... ఏదైనా సమస్యపై ఒక మహిళ పోలీస్ స్టేషన్కు వచ్చిందంటే ఆ మహిళకు న్యాయం చేసే వరకు నిద్రపోని పోలీస్ అధికారిణి. ఎవరు చేయలేని ఇసుక మాఫియాను సైతం కడగడలాడించిన పోలీస్ మేడం..... ఆమె.. ఎవరో కాదు.....మధిర టౌన్ ఎస్సై నారాబోయిన సంధ్య. అనతి కాలంలోనే పట్టణ ప్రజల నుండి శభాష్ అనిపించుకున్న పోలీస్ మహిళా అధికారిణి. ప్రజల రక్షకురాలిగా ఆది నుండి అసాంఘిక శక్తులపై ఉక్కువాదం మోపుతూ ఓవైపు నేర నియంత్రణకు మరోవైపు సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పైన బాలబాలికలకు సమాజంలో చెడు వ్యసనాల గురించి గుడ్ టచ్ - బాడ్ టచ్, గంజాయి వంటి అక్రమ రవాణా గురించి దాన్ని వాడితే జరిగే పరిణామాల గురించి వివరిస్తూ మరోవైపు అక్రమ ఇసుక రవాణా పట్ల మరియు పేకాటరాయుల పట్ల ఉక్కుపాదం మోపుతూ అభాగ్యుల పాలిట కొండంత అండగా నిలబడుతూ విధి నిర్వహణలో ముందుకు సాగుతున్న మేడం ఎస్సై సంధ్య. మధిర పట్టణంలో ఎస్సైగా బాధ్యతలు




స్వీకరించిన క్షణం నుండి తనకంటూ ప్రత్యేకమైన మార్కు చూపిస్తూ పట్టణ రక్షణలో ఆమె ప్రత్యేకతను చాటుకున్నారు. వచ్చిన కొద్ది నెలల కాలంలోనే నేరాల నియంత్రణకు ప్రత్యేకమైన ప్రణాళిక రూపొందించి గతంలో ఎన్నడు లేని విధంగా నేరాల నియంత్రణ కోసం రోజువారి సమీక్ష నిర్వహించి వాటిని కట్టడి చేయడంలో ప్రధాన లక్ష్యంగా ఆమె కృషి ఎనలేనిది. నేర నియంత్రణకు శాంతిభద్రతల పరిరక్షణకు ఆమె చూపిస్తున్న ప్రత్యేక చొరవ ఆమెకు ఉద్యోగం పట్ల ఉన్న ప్రేమను తెలియజేస్తుంది. ఇలాంటి అధికారులు చాలా అరుదుగా ఉంటారు ఇలాంటి అధికారులకు ప్రజలు తోడుగా ఉంటే సమస్యలు దరిచేరవు ఈ మధ్యకాలంలో వరుస ఇళ్లను లక్ష్యంగా చేసుకొని దోపిడీకి పాల్పడుతున్న నేరస్థుడు గోపి నీ అతి తక్కువ సమయంలో పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించటమే ఆమె వృత్తిపట్ల ఉన్న పట్టుదల తెలుస్తుంది అనటంలో అతిశయోక్తి లేదు. అతి తక్కువ సమయంలో చాకచక్యంగా నేరస్థున్ని పట్టుకొని ప్రజలకు శాంతిభద్రతలు చేకూర్చినందుకు వైరా ఏసిపి ఎమ్మెల్యే రెహమాన్ టౌన్ ఎస్సై సంధ్యలు రివార్డుతో అభినందించడాన్ని పలువురు సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# విద్వాన్ హైస్కూల్లో సర్వ మానవాళి కోసమే ఏసుక్రీస్తు జననం.. ఫెలోషిప్ నిర్వహించిన ఫాదర్స్..








**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి, డిసెంబర్6)మండల కేంద్రంలోని విద్వాన్ మండల ఆదర్శ అందరు కలిసి చక్కగా ఏసుక్రీస్తు గురించి బోధించారు.ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సర్వ మానవాళి కోసం జన్మించిన ఏసుక్రీస్తు జననం అని ప్రముఖ వ్యాకోపదేశకులు గుర్రం దేవదాస్ అన్నారు. గురువారం రాత్రి కారేపల్లి లోని విద్వాన్ స్కూల్ మైదానంలో సింగరేణి మండల ఫాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాకోపదేశకులు గుర్రం దేవదాసు మాట్లాడుతూ దేవుడు పై ప్రేమ నమ్మకం కలిగి ఉండాలని, దేవుని వాక్యం సజీవమైనదని, దేవుని మాటలే బైబిల్ లో రాసిన వచనాల వలే ప్రజలకు చేరుతాయి అన్నారు. ప్రజల మాటల్లో ఆదరణ ఉండదని దేవుని మాటలు వినడం వలన అది మన మనసు లోతుల్లోకి వెళ్లి పరిశీలనా, పరిశోధన చేసి సత్య శీలున్ని చేస్తుందన్నారు. మంచి మాటలు వినకుండా దుష్టుడు నిరంతరం అడ్డు పడుతూనే ఉంటాడని ఏసుక్రీస్తు నమ్ముకున్న వారు ఆ దుష్టుడికి సైతం లొంగకుండా సద్గు ణాలు కలిగి ఉంటారన్నారు. ఈ విశ్వాన్ని రక్షిం చేందుకు రక్షకుడిగా ఏసుక్రీస్తు జన్మించాడన్నారు. ప్రజలందరూ ఏసుక్రీస్తు పట్ల నమ్మకంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధు సుధన్ రావు, మండల అధ్యక్షులు ప్రేమ్ సాగర్, కార్యదర్శి విలియం కేరి, పాల్ రాజ్, జాన్ ప్రకాష్, ఏజి స్టీఫెన్ పాల్, జయ రాజు, మోసెస్, బాల కృష్ణ, లాజరస్, ఉదయ్ కిరణ్, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బౌద్ధక్షేత్రం వద్ద డైక్‌కు కంచె ఏర్పాటు చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం వద్ద ఉన్న డైక్ కు కంచె ను ఏర్పాటు చేయాలని తెలంగాణ చారిత్రకా కమిటి సభ్యులు కట్టా శ్రీనివాస్ కోరారు.మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం సమీపంలో ఉన్న డైక్ లక్షణాలు కలిగిన స్థలం ను శుక్రవారం ఆయన పరిశీలించారు.పూర్వం పాము బండ గా ఉన్న స్థలంలో డైక్ (భూగర్భంలో ఏర్పడిన లావా ఇది క్రమంగా భూమి పొరల్లోకి రాతిగా మారి వచ్చేది) ఖమ్మం నుంచి దనియాలగూడెం వరకు ఉందని నమ్మకం.బౌద్ధక్షేత్రం వద్ద రాయి బ్లాక్,పింక్,వైట్ రంగులలో ఉంది.దీనిని డైక్ గా గుర్తించి కంచె ఏర్పాటు చేసి,పర్యాటక ప్రాంతం మరియు సైన్స్ విజ్ఞానం కోరకు విద్యార్ధులకు బోర్డు ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముతో రాకపోకలకు ఇక్కట్లు

**వైరా టౌన్(సూర్య న్యూస్ ):-**



ఖమ్మం నుంచి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి పనుల్లో భాగంగా మండల పరిధిలోని సోమవరం దగ్గర ఉపరితల వంతెన పనులు జరుగుతుండడంతో వైరా మధిర ప్రధాన రహదారిపై దుమ్ముకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. రోడ్డుకు నీళ్లు వేయాల్సిన అవసరం ఉన్న గుత్తేదారులు విస్మరించడంతో సమస్య తీవ్రమైంది.దుమ్ము రావడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు




**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ లో ఉన్న విగ్రహానికి లయన్స్ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను కాపాడుతున్నారని ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదని ఎంత గొప్పగా జీవించే మనదే ముఖ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రక్తహీనత కేసులు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా..?

**-మహిళలు.. ముఖ్యంగా గర్భిణులు, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోంది..**

**-రక్తహీనత విముక్త భారత్, పోషకాహార నివారణ పథకాలతో వచ్చిన మార్పు వివరాలేంటి..?**

**-లోక్ సభలో లిఖితపూర్వకంగా కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
దేశంలో మహిళలు, గర్భిణులు, బాలింతలు.. పిల్లలపై రక్తహీనత తీవ్ర ప్రభావం చూపుతోందని, ఈ కేసులు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వానికి తెలియదా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రశ్నించారు. దీని నివారణకు చేపట్టిన పథకాలు, కార్యక్రమాలతో వచ్చిన మార్పు వివరాలు ఏమిటని అడిగారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ మేరకు శుక్రవారం లోక్ సభలో లిఖిత పూర్వక ప్రశ్నలో కోరారు. దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిచ్చారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (2019-21) ప్రకారం.. దేశంలోని 15-49 సంవత్సరాల వయస్సు గల స్త్రీలలో రక్తహీనత 57 శాతం, 6-59 నెలల వయస్సు గల పిల్లల్లో 67.1 శాతంగా ఉందని తెలిపారు. నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం అనేమియా ముక్త్ భారత్ (ఏఎంబీ) అనే కార్యక్రమాన్ని 6X6X%6 వ్యూహంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాలలకు సంబంధించి 6-59 నెలలు, 5-9 సంవత్సరాలు, కౌమారదశలో 10-19 ఏళ్ళు, మహిళలు 15- 49 సంవత్సరాలు లోపు వారు, గర్భిణులు, బాలింతలకు ఆరు దశల్లో రోగనిరోధక ఇనుము, ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ (IFA) సిరప్ ఇస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు, బాలింతలకు రెండో త్రైమాసికంలో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నా మన్నారు. ప్రతి ఏటా అంచనా..ఏడాది పొడవునా డిజిటల్ ఇన్వాసివ్ హిమోగ్లోబినో మీటర్ తో గర్భిణులు, మహిళల్లో రక్తహీనతను పరీక్షిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తన జవాబులో వివరించారు. అంగన్‌వాడీ సెంటర్లు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం ద్వారా.. పౌష్టికాహారం అందేల చూస్తున్నామని తెలిపారు. అలాగే.. జాతీయ, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశాలతో రక్తహీనత ముక్త్ భారత్ అమలును అంచనా వేయిస్తున్నట్లు తెలిపారు. ఇంకా..ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో రక్తహీనత నివారణ కోసం సమష్టిగా కృషి చేస్తున్నట్లు వివరించారు.

# పిల్లల పెంపకం ఒక సామాజిక బాధ్యత

**-స్కోప్ ఆర్డి డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్**






**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
పిల్లలని సామాజిక బాధ్యత మంచి వ్యక్తులుగా పెంచి సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దినప్పుడే నవ సమాజాన్ని నిర్మించగలుగుతామని కోపాటి డైరెక్టర్ ఎమ్మెల్ ప్రసాద్ హితవు పలికారు చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో స్కోప్ ఆర్డి ఆధ్వర్యంలో స్థానిక కొత్త మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా మీటింగ్ హాల్లో తల్లిదండ్రులకు బాలల సంరక్షకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ప్రస్తుతం మొబైల్ ఫోన్ ఇంటర్నెట్ సామాజిక మాధ్యమాలు బాలలపై విరివిగా ప్రభావితం చూపుతున్నాయని వాటిని ఎంత తక్కువ వినియోగిస్తే బాలుడు యొక్క భవిష్యత్తు అంత చక్కగా రూపుదిద్దుకుంటుందని కావున తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను పెంచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా బాలలు అనేక రకాల వేధింపులకు గురవుతున్నారని వాటిని నిర్మూలించడానికి సామాజిక బాధ్యతగా తమ సంస్థ ద్వారా ఆయా సంబంధిత శాఖల యొక్క సహాయ సహకారాలతోటి బాలల సంరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు మరో అతిథి బాలల సంక్షేమ కమిటీ సభ్యులు ఈ లింగయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని బాలల రక్షణ సంరక్షణకు కమిటీ నిరంతరం అందుబాటులో ఉంటూ కృషి చేస్తుందని తెలిపారు బాల్యవివాహాలు బాలలపై లైంగిక దాడి తదితర అంశాలను చాలా సున్నితంగా చూడాలని తెలిపారు చరవాణి వినియోగించడం వల్ల బాలలు మానసిక శారీరక రుగ్మతలకు లోనవుతున్నారని తీవ్ర ఒత్తిడితో ఒక్కో సందర్భంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కావున తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనిస్తూ వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలని తెలిపారు బాలల సమస్యలు ఏవైనా ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారుమానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ ఆన్లైన్ ద్వారా బాలల మానవ అక్రమ రవాణా కు గురవుతున్నారని ఇవి నానాటికి పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు సామాజిక మాధ్యమాల ద్వారా అక్రమ రవాణా దారులు సరికొత్త పందాలు బాలలను మహిళలను లక్ష్యంగా చేసుకొని ఆన్లైన్ దాడులు చేస్తున్నారని నిత్యం బాధితులు తమ వద్దకు రావడం జరుగుతుందని కావున అప్రమత్తంగా వ్యవహరించి సమస్య ఏదైనా ఉంటే వెంటనే డైలీ హండ్రెడ్ లేదా 1930 నెంబర్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు రిసోర్స్ పర్సన్ అఖిల్ సెల్ ఫోన్ మరియు అంతర్జాల్లాన్ని వినియోగించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో మోసాలను ఏ విధంగా గుర్తించాలో ఏదైనా సమస్య తలెత్తిన సందర్భంలో వెంటనే ఎలా కేసులను రిపోర్ట్ చేయాలో అందరికీ వివరించారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మెప్మా టిఎంసి సుజాత, డా చైతన్య, మెప్మా సిఆర్పిలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 6 ఖమ్మం నగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కి నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి రాజకుమార్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళులు



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాత బస్టాండ్ లో ఉన్న విగ్రహానికి లయన్స్ సభ్యులు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం విలువలను కాపాడుతున్నారని ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదని ఎంత గొప్పగా జీవించే మనదే ముఖ్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ చింతోజు నాగేశ్వరరావు వజినేపల్లి చక్రవర్తి మిట్టపల్లి రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# శరణుగోషలతో మారుమ్రోగిన ముస్తఫానగర్

**– శ్రీదివ్య మణికంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా మహాపడి పూజ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
నగరంలోని ముస్తాఫానగర్ ప్రాంతం శుక్రవారం 'స్వామి యే శరణం అయ్యప్ప, అన్నదాన ప్రభువే శరణం అయ్యప్ప' నామస్మరణలతో మారుమ్రోగింది. ఖమ్మం ముస్తాఫానగర్ చెందిన శ్రీదివ్య మణికంఠ అన్నదాన సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీపాకతిళ్ల నారాయణ నంబూద్రి చేత మహాపడి పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అయ్యప్ప భక్తులు వేలాధిగా తరలివచ్చారు. స్వామియే శరణం అయ్యప్ప అంటూ శరణుఘోషలతో అయ్యప్ప మాలధారణ స్వాములు శబరిగిరీశుడిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కోదాడ భాస్కర్ గురుస్వామి భజనా బృంధం పాడిన పాటలు భక్తులను తన్మయత్వంలోకి ముంచెత్తాయి. గుంటూరు కి చెందిన రాము భవాని స్వామి పలు దేవతామూర్తుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి చైర్మన్ చిర్రా రవి, ప్రధాన కార్యదర్శి పుట్ట మల్లికార్జున్,కృష్ణమూర్తి ,నిదిగొండ శేఖర్,కూరపాటి రవితేజ, మాచర్ల నరేశ్., సామినేని రవి, చందా రాంబాబు, వీరభద్రం, కిషన్,చెరుకూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేపకుంట్లలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 6 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామంలోని భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా నాయకులు అరివికట్ల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ అనగారి వర్గాల పేద ప్రజల కోసం భారత రాజ్యాంగాన్ని అందించిన మహా మేధావి మహాజ్ఞాని అని దేశం కోసం తన కుటుంబాన్ని కోల్పోయిన ఈ దేశం కోసం అడుగుల కోసం అందరి హక్కుల కోసం రాజ్యాంగాన్ని నిర్మించిన మహా మేధావి అని ప్రేమ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు బండి నాగేశ్వరరావు, అరివికట్ల సుధీర్, బాణోత్ నాగేందర్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, చౌగాని రామారావు, ధారా శ్రీకృష్ణ, రెంటాల దానయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధరవత్ సుధాకర్, కొట్టే రాజు, షేక్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 07 డిసెంబర్ 2024

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్.అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రైల్వే కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు ముందుకు రావాలన్నారు అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు.వెంకట కృష్ణారావు, మీడియా ఇంచార్జ్ మల్లెల లక్ష్మణరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జానీ భాష, మండల నాయకులు జి. బాబురావు,ఎస్.కె.షబాష్,వేమిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు,మాజీ ఎంపీటీసీ కృష్ణార్జున రాజు,గుర్రాల పుల్లారెడ్డి, దేవరకొండ అనిల్,సుధాకర్,నంద్రు జనార్ధన్, రాజు,సూరం శెట్టి రాజేష్,నంద్రు ఆనందరావు, ఎస్ కే బాజీ,పీట నరసింహారావు, భూషణం,జానకి శివ, వేమిరెడ్డి రామిరెడ్డి,బాలరాజు, మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఖమ్మం జడ్పీ అంబేద్కర్ సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నివాళు లర్పించారు ఈ సందర్భంగా బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ మాట్లాడుతూ కుల వ్యవస్థలో అసమానతలను రూపుమాపేందుకు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల దేశ ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసి నవభారత నిర్మాణానికి బాటలు వేశారని లింగాల రవికుమార్ అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన నవ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ప్రజా చైతన్య బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని లింగాల రవికుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ కుల ప్రజా సంఘాల నేతలు గుంతేటి వీరభద్రం కత్తి నెహ్రూ గౌడ్ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు ఏపీఎం దామల్ల వెంకటేశ్వర్లు దాసరి శ్రీనివాస్ తలారి రాధాకృష్ణ చింతల రవి ఎర్ర గంగాధర్ కరాటే వేణు దారా ఆనంద్ కుమార్ కొప్పుల రామకృష్ణ గొర్రె ముచ్చురాజు పాలపాటి మీనయ్య గండమల అంజి నల్లపు రమేష్ సుంకర రవితేజ చిన్నాల రవి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో..గత మూడేళ్లలో లిజీడీపీ పరంగా ఆరోగ్య వ్యయ వివరాలేంటి..?

**-కోవిడ్ మహమ్మారి తర్వాత.. ఈ శాతాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించిందా..?**
**-లోక్ సభలో వివరాలు కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ)కి అనుగుణంగా గత మూడు సంవత్సరాల కాలంలో దేశంలో ఆరోగ్య వ్యయ వివరాలు ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో శుక్రవారం లిఖితపూర్వకంగా ప్రశ్నించారు. కోవిడ్ మహమ్మారి తర్వాత.. వెచ్చింపులపై ఆరా తీశారు. దీనికి గాను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల సహాయ మంత్రి అనుప్రియా పటేల్ సమాధానమిచ్చారు. జాతీయ ఆరోగ్య ఖాతాల అంచనాల ప్రకారం, స్థూల దేశీయోత్పత్తి (GDP)లో ప్రభుత్వ ఆరోగ్య వ్యయం (GHE) 2014-15లో 1.13% నుండి 2021-22లో 1.84%కి పెరిగిందని తెలిపారు. ఆరోగ్యంపై ప్రభుత్వ పెట్టుబడులు 2025 నాటికి GDPలో 2.5%కి చేరుకుంటాయని అన్నారు. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రాల్లో ఆరోగ్య రంగానికి ప్రాధాన్యం పెరిగేలా, బడ్జెట్లో కేటాయింపులు ఉండేలా చూస్తోందని తెలిపారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ DoHFW)కి బడ్జెట్ కేటాయింపులు పెరిగాయని..ఇలా 70,051 కోట్ల గ్రాంట్లకు చేరినట్లు వివరించారు.కోవిడ్ మహమ్మారి తర్వాత ఇలా.. కోవిడ్-19 ఎమర్జెన్సీ రెస్పాన్స్ అండ్ హెల్త్ సిస్టమ్ ప్రిపేర్డ్‌నెస్ ప్యాకేజీ (ECRP) రూ. 15,000 కోట్లను ప్రభుత్వం ఏప్రిల్ 2020లో ఆమోదించిందని కేంద్ర సహాయ మంత్రి.. ఎంపీ రఘురాం రెడ్డికి వివరించారు. అదనంగా, ECRP ఫేజ్-II కూడా క్యాబి నెట్ ఆమోదించిందని...రూ. 23,123 కోట్లు (సెంట్రల్ కాంపోనెంట్‌గా రూ. 15,000 కోట్లు & స్టేట్ కాంపోనెంట్‌గా రూ. 8,123 కోట్లు) కేటాయించినట్లు తెలిపారు.

అంతేకాకుండా, 2021-22 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 35,000 కోట్ల వ్యయంతో ఉచిత టీకాలు వేయడానికి కేంద్ర ప్రభుత్వం "జాతీయ COVID-19 టీకా కార్యక్రమాన్ని కూడా అమలు చేసిందిని అన్నారు.ఇంకా.. PM-ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (PM-ABHIM) ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల సామర్థ్యాలను అభివృద్ధి చేయడానికి ఒక మిషన్‌గా ప్రారంభించిన్నట్లు తెలిపారు. రూ. 64,180 కోట్లతో కేంద్ర ప్రభుత్వం.. విశేష కృషి చేస్తున్నట్లు వివరించారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుక

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**



డిసెంబర్ 6 ఖమ్మం నగరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం సెంటర్ లో మాల మహానాడు నాయకులు గుంతేటీ వీరభద్రం అధ్యక్షత జరిగిన 68వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించటం జరిగింది. 68వ వర్ధంతి ఉత్సాహాన్ని పురస్కరించుకొని గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అస్పృశ్యత అంటరానితనం నుండి యావత్ భారతదేశం అంటరాని కులాలకు విముక్తి కల్పించిన మహాదాత బడికి గుడికి దూరం చేసిన సమాజంలో బడికి గుడికి దగ్గర చేసి లోనికి వెళ్లి చదువుకునే అవకాశం కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు రాజ్యాంగ హక్కుల రక్షణతో సమాజాన్ని కాపాడిన మహనీయుడు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధునిక భారతదేశ వ్యవస్థాపక పితామహుడిగా కీర్తి పొందిన మహనీయుడు అలాంటి మహనీయుడు కి నివాళులర్పించడం మన జాతికి గొప్ప గర్వకారణమని పేర్కొన్నారు. ఈ సమాజంలో మనువాద రాజ్యాంగం ద్వారా అనిసింపేయబడ్డ స్త్రీ జాతికి ఉద్యోగ భద్రత ప్రాణ రక్షణతో పాటు ప్రాథమిక హక్కులు కల్పించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ సలహాదారులు కొరివి దయానంద్, వరద నరసింహారావు, జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు పోస్టల్ ఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ, కోశాధికారి ఎజ్జు ఏలియా, నారమల్ల వెంకన్న, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య, తలారి రాధాకృష్ణ, పాలపాటి మిన్ను, మేడికొండ అంతోని, ఎర్ర గంగాధర్, బిందే రమేష్, నల్లపు రమేష్, పట్టేటి ఉదయ్, చింతపల్లి వెంకటేశ్వర్లు తోపాటు జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నేడు భారత రాజ్యాంగాన్ని కాపాడుడమే బిఆర్ అంబేద్కర్‌కు ఘనమైన నివాళి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం త్రీ టౌన్/భారత రాజ్యాంగాన్ని కాపాడుడమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనమైన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అన్నారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ గ్రెంయిన్ మార్కెట్ దగ్గర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి బుక్య శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది ముందుగా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి యర్రా శ్రీకాంత్ గారు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం సమానత్వం అసమానతలు లేని సమాజం కావాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కావాలన్నారు బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశంలో ఎంతోమంది పేద ప్రజలకు అణగారిన వర్గాలకు ఉపయోగపడిందన్నారు కానీ నేటి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాదాన్ని ముందుకు తీసుకొస్తుందని ఆరోపించారు మనువాదం వల్ల కులాల మధ్య మతాల మధ్య అనేక ఘర్షణలకు దారి తీస్తాయని ఈ సందర్భంగా ఆయన వివరించారు రాజ్యాంగంలో అందరికీ చదువు అందరికీ ఉద్యోగం అందరికీ ఉపాధి ఇవ్వాలని చెప్పుతుంటే నేటి బిజెపి ప్రభుత్వం పెద్దపెద్ద కార్పోరేట్ శక్తులకి రాయితీ ఇస్తూ పేద ప్రజల కడుపు కొడుతుందని ఆరోపించారు స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాల అయితున్న నేటికీ 90 శాతం మంది ప్రజలకు కనీసం తిండి ఇల్లు బట్టలు లేవని సరైన వైద్యం సరైన విద్య అందుబాటులో లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు వీటన్నిటికీ పరిష్కారం కావాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం చాలా అవసరం అని రాజ్యాంగం కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, సిపిఎం త్రీ టౌన్ నాయకులు వజినేపల్లి శ్రీనివాసరావు, 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, త్రీ టౌన్ నాయకులు ఎస్కే ఇమామ్, శీలం వీరబాబు, బజ్జూరి రమణారెడ్డి ,సోమవారపు సుధీర్, రంగు హనుమంత చారి, చీకటిమల్ల శ్రీనివాస్ రావు, ఎస్కే మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా రేవంత్ రెడ్డి పాలన

**-ప్రతిపక్షాల గొంతు నొక్కేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-ఈనెల తొమ్మిది జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తుతాం**
**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావు పై పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది**
**-మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**ఖమ్మం ,సూర్య బ్యూరో:-**

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులపై రాష్ట్రంలో చేపడుతున్న కక్ష సాధింపు చర్యలపై ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రతిష్టతను దెబ్బతీసే విధంగా రేవంత్ రెడ్డి పాలన ఉందని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 69 వ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం తరపున ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని సుందరీకరణ చేసేందుకు, ప్రజా సందర్శనకు నోచుకోకుండా ప్రభుత్వం ఎందుకు రాజకీయం చేస్తుందనీ విమర్శించారు.అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తే.. కెసిఆర్ పాలనలో దళితులకు జరిగిన సంక్షేమం గుర్తుకొస్తుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారా..? అన్ని ప్రశ్నించారు.నాడు ప్రతిపక్షంలో ప్రశ్నించే గొంతుకను అవుతాను అని, నేడు అధికారం రాగానే ప్రశ్నించే ప్రతిపక్ష నాయకులను అణచి వేస్తున్న రేవంత్ రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పోలీస్ స్టేషన్లు, కేసులు కొత్తేమీ కాదు అని ప్రభుత్వ బెదిరింపులకు భయపడతారు అనుకోవడం అవివేకమేనని అన్నారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థతో రాజ్యమేలాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇకనైనా తీరు మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో మరింత చులకన అవుతారన్నారు. ఈనెల 9వ తేదీ నుండి జరిగే శీతాకాల సమావేశాల్లో అసెంబ్లీ శాసన సభ వేదికగా ప్రజా సమస్యలను గొంతెత్తుతామని తెలిపారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పై పోలీసులు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలందరినీ ఆశ్చర్యపరిచిందనీ పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతకాక ప్రతిపక్ష నాయకులపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి మాట్లాడే భాష తీరు కు ప్రజలు ఛీ కొడుతున్నారనీ ముఖ్యమంత్రి వచ్చి అబద్దాలు చెప్పుతున్నాడనీ,చివరికి దేవుళ్లను కూడా మోసం చేస్తున్నాడని ఆరోపించారు.రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం 420 హామీలతో ఆరు గ్యారెంటీలను తెలంగాణ ప్రజలకు ఆశ చూపించి, రైతులను, పేదవారిని విద్యార్థులను మోసం చేశారన్నారు.రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో నెలకొన్న దుర్భరమైన పరిస్థితిలకు ముమ్మాటికి రేవంత్ రెడ్డి కారణమన్నారు.గురుకుల పాఠశాలలో చదివే బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం శాపంగా మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏం ఘనత సాధించారని, ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని విమర్శించారు.తెలంగాణ తల్లి విగ్రహం పై కూడా రాజకీయాలు చేస్తుండడం సిగ్గుచేటు అని నేడు అధికారం ఉంది కదా అని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చవచ్చు నని తెలంగాణ బిడ్డల మనసుల్లో నాటుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మీరు చెరపగలగుతారు ? అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, కేసీఆర్ సుపరిపాలనను, కేసీఆర్ ఆనవాళ్లను లేకుండా చేసేందుకు చేసే ప్రయత్నాలు విఫల ప్రయత్నాలు గానే ఉంటాయన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే విషయాలపై రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని






హితవు పలికారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అన్ని పరిణామాలను తెలంగాణ ప్రజలు పరిశీలిస్తున్నారన్నారుత్వరలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికలలో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పక మానరు అని అన్నారు.దేశ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ప్రతిపక్ష నాయకులను అణిచివేసేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న కుట్రాలను న్యాయస్థానాల వేదికగా ఎదుర్కొంటామన్నారు.ప్రతిపక్ష నాయకుల అరెస్టులతో ప్రజా సమస్యలను ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుల గొంతులను అణిచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం తరం కాదు అని తెలిపారు. మీడియా సమావేశంలో మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, ఖమ్మం నగరపార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, దేరంగుల బ్రహ్మం, ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, గుండ్లపల్లి శేషగిరి రావు, లింగనబోయిన సతీష్, మహర్షి, నాయకులు సద్దాం షేక్, బలుసు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

---

# అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు కల్పించిన అంబేద్కర్

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు పగిడికత్తుల ఈదయ్య**
**- అంబేద్కర్ ఆశయాలను ఎన్నడూ మరువం,ఆశయం కోసం కృషి చేస్తాం**
**-అంబేద్కర్ ఆశయ సాధకుడు కాలపంగు బాబురావు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి మండలంలో భైరవులపల్లి,నాచేపల్లి గ్రామాల్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఈదయ్య మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు నడవాలని నడిపించాలని అని కోరారు.దళిత జాతి అభ్యున్నత కోసం అంబేద్కర్ చేసిన కృషి జాతి ఎప్పటికీ మరువలేదన్నారు. ఈ సందం్భంగా అంబేద్కర్ ఆశయ సాధకుడు కాలపంగు బాబూరావు మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాలను ఎన్నడు మరువబోమని మర్చిపోమని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కును కల్పించిన అంబేద్కర్ సేవలను మరవలేమన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ నిరంతరం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేద్కర్ ఆశయ సాధకులు, ప్రజలు పెద్దలు,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# మాలమహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-**

మాలమహానాడు రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఎస్. మధుసూదన్ రావు (చిన్ని ), రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ ల ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని టెలిఫోన్ ఎక్చేంజి వద్ద గల భారత రత్న అంబేద్కర్ విగ్రహానికి మాలమహానాడు నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మధుసూదన్ రావు (చిన్ని )మాట్లాడుతూ పీడిత వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకు, దళిత వర్గాల సంక్షేమానికి అంబేద్కర్ తన జీవితాంతం పోరాడారన్నారు. యువత అంబేద్కరిస్టులుగా ఆయన మార్గంలో పయనించి హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని, తద్వారా దళిత వర్గాలను రాజ్యాధికారం సాధించే దిశగా చైతన్యులను చేయాలన్నారు.అనంతరం కూరపాటి రవీందర్ మాట్లాడుతూ పార్లమెంట్ లో పోరాటంచేసి మహిళలకు ఓటు హక్కు సాధించి పెట్టిన అంబేద్కర్ ఆశయసిద్ధి కోసం మహిళలు అందరూ ముందడుగు వేయాలన్నారు. ఎ.సి వర్గీకరణకు నిరసన తెలిపి ఎస్.సి కులాల వారందరు సమైక్యంగా ఉండాలని, షెడ్యూల్ కులాలను విడదీయాలానే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కుట్రకు మన ఐక్యమత్యం నిదర్శనం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మేతిని లక్ష్మి,, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సబ్బారాపు నాగేందర్ (బుస్సి ), జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన, జిల్లా నాయకులు సత్తమ్మ, వెలగపూడి నాగయ్య,బి. సి సంఘ నాయకులు గుమలాపురం సత్యనారాయణ , కొత్తగూడెం పట్టణ మాల మహానాడు మహిళా అధ్యక్షురాలు రోహిణి నాయకులు ఎస్. కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వైరా ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ శంఖుస్థాపన చేశారు.మండలంలో పర్యటించిన 1000 కోట్లతో అభివృద్ధి,సంక్షేమ పథకాల కార్యక్రమానికి శంఖుస్థాపన చేయుటకు పర్యటించిన ఏం ఎల్ ఏ బోడియా తండా,తుమ్మలపల్లి, లక్ష్మీపురం ,గుబ్బాగుర్తి,తనికెళ్ళ,సాలబంజర,మేకలకుంట గ్రామాలలో సిసి రోడ్స్,బిటి రోడ్లకు శంఖుస్థాపన చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈ నియోజకవర్గం అభివృద్ధి కోసం అన్ని విధాలుగా నావంతు కృషి వుంటుందన్నారు.సీతారామ ప్రాజెక్టు నుండి ఎన్ ఎస్ పి కాలువలకు అనుసంధానం వైరా రిజర్వర్ కు నీళ్ళు తెచ్చేందుకు 125కోట్లు మంజూరైన నిధులలో 80 శాతం పూర్తి అయ్యిందని మరో రెండు మూడు నెలల్లో పూర్తి అవుతుందన్నారు.నియోజకవర్గంలో 100 పథకాల గదుల నిర్మాణం కోసం 26కోట్లకు టెండర్ పక్రియా ముగిసిందన్నారు.ఈ కార్యక్రమంలో తహీల్దార్ తఫ్ జల్ హుస్సేన్ ,ఎంపీడీఓ రమాదేవి, డీఈ వేంకటేశ్వర్లు, ఏ ఈ కిషోర్,నాయకులు వడ్డే.నారాయణరావు,సూరంపల్లి.రామారావు, గోసు. మధు, రోశయ్య, పరికపల్లి.శ్రీను,కోసూరి.శ్రీను,ఏలూరి.శ్రీనివాసరావు,చెన్నారావు,కృష్ణార్జున రావు,మహేష్ పాల్గొన్నారు.